


epaper. aksharakalam. com

# అక్షరకలం

తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com




సంపుటి : 17 సంచిక : 253 | 25-10-2025 శనివారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | హైదరాబాద్ | వరంగల్ | మహబూబ్‌నగర్ | పేజీలు : 12 వెల : రూ.1.00



2 లో..


## జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా

# చర్చిస్తారు

**ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు**

బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు.

# ఘోర బస్సు ప్రమాదం



- మంటల్లో కాలి బూడిదయిన బస్సు
- ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి
- బైకును ఢీకొని తగులబడ్డ బస్సు
- ప్రమాదం గుర్తించని డ్రైవర్లు
- బతికిబయటపడ్డ 22మంది
- పలువురికి గాయాలు..
- ఆస్పత్రిలో చికిత్స
- కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన





2 లో..

యాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది.



2 లో..

# ప్రజల ప్రాణాలతో ట్రావెల్స్ బస్సుల చెలగాటం

- కర్నూలు ఘటనపై బిజెపి అధ్యక్షుడు రామ్ దిగ్భ్రాంతి
- కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక.. ఓటర్ల

# తుది జాబితా విడుదల

- జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 4,01,365 మంది ఓటర్లు
- ఓటర్లలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు
- నోటిఫికేషన్ తర్వాత పెరిగిన 2,383 మంది ఓటర్లు




**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

హైదరాబాద్ నగరంలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్ల తుది జాబితాను జిల్లా ఎన్నికల అధికారి ఆర్.వి. కర్ణన్ ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 4,01,365 మంది ఓటర్లు ఉన్నారని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఆయన మీడియా సమావేశం నిర్వహించి వివరాలు తెలియజేశారు.నియోజకవర్గంలో నాలుగు లక్షలకు పైగా ఓటర్లు ఉన్నారని, వీరిలో 2,08,561 మంది పురుషులు, 1,92,779 మంది మహిళలు ఉన్నారని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన తర్వాత జూబ్లీహిల్స్‌లో 2,383 మంది ఓటర్లు పెరిగినట్లు ఆయన తెలిపారు.ఎన్నికల నేపథ్యంలో నిత్యం తనిఖీలు నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు. ఇప్పటి వరకు రూ. 2.84 కోట్లు స్వాధీనం చేసుకున్నామని, అలాగే రూ. 3.69 లక్షల విలువ చేసే 512 లీటర్ల మద్యం పట్టుకున్నామని తెలిపారు. ఉప ఎన్నిక బరిలో 58 మంది అభ్యర్థులు ఉన్నందున ఒక్కో పోలింగ్ బూత్‌లో నాలుగు బ్యాలెట్ యూనిట్స్, ఒక వీవీప్యాట్ వినియోగిస్తామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.

# బస్సు ప్రమాద ఘటనపై రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి

## మృతుల కుటుంబాలకు 2లక్షలు, క్షతగాత్రులకు 50వేల పరిహారం

**న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి**



కర్నూల్ జిల్లాలో ఘోర బస్సు ప్రమాదం ఘటనపై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. హైదరాబాద్ టూ బెంగళూరుకు వెళ్తోన్న కావేరీ ట్రావెల్స్ బస్సు చిన్నటేకూరులో బైకును ఢీకొనడంతో మంటలు చెలరేగాయి. ప్రమాదం సమయంలో బస్సులో 40 మంది ప్రయాణికులు ఉండగా, అందులో బైకర్‌తో పాటు 20మంది చనిపోయినట్లు సమాచారం. ఘటనలో బస్సు పూర్తిగా దగ్ధమైంది.అయితే, బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులకు కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50వేల చొప్పున పరిహారం ప్రకటించారు. బస్సు ప్రమాదంపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కూడా స్పందించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేస్తూ ఘటనపై విచారం వ్యక్తం చేశారు. మృతులకు సంతాపం తెలిపారు.

## బస్సుప్రమాద ఘటనపై

# సమగ్ర విచారణ

### ప్రమాదంనపై మంత్రి పొన్నం దిగ్భ్రాంతి

**హైదరాబాద్ అక్షరకలం ప్రతినిధి**

: కర్నూలు బస్సు ప్రమాదంపై సమగ్ర విచారణ చేస్తున్నామని తెలంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.



హైదరాబాద్ నుంచి బస్సు బయలుదేరిన నేపథ్యంలో.. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. అవసరమైన సహాయక చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేటు బస్సుల వేగ నియంత్రణకు చర్యలు చేపడతామని తెలిపారు. ఈ ఘటనపట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు.

# తెలంగాణ ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**




తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని జిల్లాల్లో అదనపు కలెక్టర్లని ఫారెస్ట్ సెటిల్‌మెంట్ ఆఫీసర్లు గా నియమిస్తూ రేవంత్‌రెడ్డి సర్కార్ ఉత్తర్వులు జారీ చేసింది. జా యింట్ కలెక్టర్ పదవి రద్దు చేసి.. కొత్త బాధ్యతలని అదనపు కలెక్టర్లకు అప్పగించింది. ఈ క్రమంలో అడవి భూసర్వే, హక్కుల నిర్ధారణ, సెటిల్‌మెంట్ పనులు వీరి పరిధిలోకి రానున్నాయి. 1967 ఫారెస్ట్ యాక్ట్ కింద ఉత్తర్వులు జారీ చేసింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ పర్యవేక్షణలో అమలు చేయనుంది. అన్ని జిల్లాల కలెక్టర్లు, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు చేపట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశించింది.

# లాంతర్లు అవసరం లేదు, మొబైల్స్‌లో ఫ్లాష్‌లైట్లు ఉన్నాయి:

## ఆర్జేడీకి మోదీ చురకలు

**బెగుసరాయ్: అక్షరకలం ప్రతినిధి**



జంగిల్ రాజ్ నేతలకు తమ కుటుంబాల పట్లే శ్రద్ధని, బిహార్ యువత జీవితాలను నాశనం చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ సారథ్యంలోని ఎన్డీయే బిహార్‌ను అభ్యుదయ పథంలోకి నడిపించిందని చెప్పారు. బిహార్‌లోని నమస్తీపూర్ జిల్లా కర్పూరీ గ్రామం నుంచి శుక్రవారం నాడు ఎన్నిక ప్రచారం ప్రారంభించిన ప్రధాని ఆ తర్వాత రెండో ర్యాలీగా బెగుసరాయ్ ర్యాలీలో పాల్గొ న్నారు. ప్రధాని మోదీ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలకు లాంతర్ (ఆర్జేడీ ఎన్నికల గుర్తు) అవసరం లేదని, ఇప్పుడు వారి మొబైల్స్‌లో ఫ్లాష్‌లైట్లు ఉన్నాయని అన్నారు. బిహార్ యువత వలసలు వెళ్లడానికి ఆర్జేడీనే కారణమని విమర్శించారు. ఆర్జేడీ జంగిల్ రాజ్‌కు ఎన్డీయే స్వస్తి చెప్పి రాష్ట్రంలో సుపరిపాలన తెచ్చిందని అన్నారు. ఆర్జేడీ–కాంగ్రెస్ హయాంలో పెట్టుబడిదారులు రాష్ట్రం విడిచి పారిపోయారని, ఉద్యోగాల పేరుతో భూములు లాక్కున్న వాళ్లు యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమయ్యారని విమర్శించారు.

### ఆర్జేడీ అహంకారంతోనే..

ఆర్జేడీ అహంకారం వల్లే జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సారథ్యంలోని జేఎంఎం.. మహాఘట్‌బంధన్‌కు స్వస్తి చెప్పిందని, తమ అభ్యర్థులు ఆరుగురిని ఉపసంహరించుకుందని మోదీ గుర్తుచేశారు.

# బస్సు దుర్ఘటనపై గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్భ్రాంతి

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**



కర్నూలు బస్సు ప్రమాదంలో 19 మంది ప్రాణాలు కోల్పోయిన దుర్ఘటనపై తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం.. రహదారులపై భద్రతా చర్యలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరాన్ని తెలియజేస్తోందన్నారు.

# జంగిల్ రాజ్‌పై వందేళ్లయినా చర్చిస్తారు

## ఆర్జెడి గత పాలనపై మోడీ ఘాటు వ్యాఖ్యలు

**పాట్నా, అక్షరకలం ప్రతినిధి**

బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచిపెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ అంటే నేరస్థుల కూటమి అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా (ఃఏఖ) శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# ప్రజల ప్రాణాలతో ట్రావెల్స్ బస్సుల చెలగాటం

## కర్నూలు ఘటనపై బిజెపి అధ్యక్షుడు రామ్ దిగ్భ్రాంతి

## కారకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కర్నూలులో జరిగిన బస్సు ప్రమాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ నుంచి బెంగుళూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నిప్రమాదానికి గురైన ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఈ విషాద ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలని, ప్రమాదంలో గాయపడిన వారికి అత్యుత్తమ వైద్య చికిత్సను ప్రభుత్వం వెంటనే అందించాలని కోరారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు మరల జరగకుండా ప్రభుత్వం సమగ్ర నియంత్రణ చర్యలు చేపట్టాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని రామచందర్ రావు వెల్లడించారు. కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర బస్సు ప్రమాదంపై బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాం÷–రతి వ్యక్తం చేశారు. బస్ ఘటనలో ఎక్కువ సంఖ్యలో మృతులు ఉండటం విషాదకరమన్నారు. మృతులకు తీవ్ర సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు. క్షతగాత్రులకు వెంటనే మెరుగైన చికిత్స అందించాలన్నారు. ఈ ఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# స్లీపర్ బస్సుల్లో ప్రమాదాలు ఎక్కువే

## ఇటీవలే రాజస్థాన్‌లో ఇలాంటి ఘోరమే

## స్లీపింగ్ సిస్టమ్‌తో ప్రమాదం నుంచి బయటపడలేని వైనం

**హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి**

కర్నూలు జిల్లాలో చోటుచేసుకున్న బస్సు దుర్ఘటన అనేక కుటుంబాలకు తీరని విషాదాన్ని మిగిల్చింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ట్రావెల్స్ బస్సులో శుక్రవారం తెల్లవారుజామున మంటలు చెలరేగి పలువురు సజీవ దహనమైన సంగతి తెలిసిందే. సరిగ్గా 10 రోజుల క్రితం రాజస్థాన్‌లోనూ ఇదేతరహా ప్రమాదం జరిగి 20 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. ఇవే కాదు.. గత కొన్నేళ్లుగా స్లీపర్ బస్సుల్లో జరుగుతోన్న ప్రమాద ఘటనలు ప్రయాణికుల్లో భయాందోళనలు రేకెత్తిస్తున్నాయి. వీటి నిర్వహణకు కఠిన నిబంధనలు తీసుకురావాలనే డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో 30 నుంచి 36 బెర్తులు ఉంటాయి. అదే మల్టీ యాక్సిల్ బస్సులైతే 36–40 మంది ప్రయాణించవచ్చు. ఒక్కో బెర్త్ ఆరు అడుగుల పొడవు.. 2.6 అడుగుల వెడల్పులో ఉంటుంది. అయితే బెర్త్‌లను అనుసంధానించే గ్యాలరీతోనే ఇక్కడ సమస్య. ఈ గ్యాలరీలు చాలా ఇరుకుగా ఉండటంతో ఒకసారి ఒక వ్యక్తి మాత్రమే వెళ్లడానికి వీలుంటుంది. ప్రమాదాల సమయంలో ప్రయాణికులు ఈ ఇరుకైన ప్రాంతం నుంచి వేగంగా బయటకు రాలేకపోతున్నారు. స్లీపర్ బస్సుల్లో ప్రయాణం సౌకర్యవంతంగానే ఉంటున్నా.. సీట్ల మధ్యలో పరిమిత స్థలం వల్ల ప్రయాణికుల కదలికలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్లే ప్రమాదం జరిగినప్పుడు ఎక్కువమంది లోపల చిక్కుకుపోతున్నారని అభిప్రాయపడుతున్నారు. ఇక, స్లీపర్ బస్సుల ఎత్తు కూడా మరో సమస్యగా మారుతోంది. సాధారణంగా వీటి ఎత్తు 8–9 అడుగుల వరకు ఉంటోంది. ఒకవేళ బస్సు ఉన్నట్టుండి ఒక వైపునకు ఒరిగిపోయినప్పుడు.. ప్రయాణికులు కిటికీలను లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లను చేరడం కష్టంగా మారుతోంది. ఈ ఎత్తు వల్ల రెస్క్యూ ఆపరేషన్‌కు కూడా ఆటంకం కలుగుతోంది. బస్సు ఎక్కి ప్రయాణికులను బయటకు తీసేలోపు మృతుల సంఖ్య పెరుగుతోందని నిపుణులు భావిస్తున్నారు. 300 నుంచి 1000 కిలోమీటర్ల దూరం ఉండే ప్రయాణాలకు స్లీపర్ బస్సులను అధికంగా వినియోగిస్తున్నారు. సాధారణంగా ఈ బస్సులు రాత్రి వేళల్లోనే ఎక్కువగా ప్రయాణిస్తాయి. దీంతో డ్రైవర్‌కు అలసట లేదా మగత వచ్చే ముప్పు కూడా ఎక్కువగా ఉంటోందని నిపుణులు చెబుతున్నారు. అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నా.. వాటి పనితీరు, సామర్థ్యంపై ఇంకా అనుమానాలు ఉన్నాయి. డ్రైవింగ్ సమయంలో తాము నిద్ర మత్తులో ఉంటున్నామని 25శాతం మంది డ్రైవర్లు అంగీకరించినట్లు 2018లో నిర్వహించిన ఓ సర్వేలో వెల్లడైంది. అర్ధరాత్రి తర్వాత నుంచి ఉదయం 6 గంటల్లోపు డ్రైవర్లు నిద్రలోకి జారుకునే అవకాశం ఉందని పలు అధ్యయనాలు పేర్కొన్నాయి. ప్రమాదాల సమయంలో మొదటి రెండు నిమిషాల్లో ప్రతిస్పందించే తీరే అత్యంత కీలకమని నిపుణులు చెబుతున్నారు. సాధారణంగా స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది ప్రయాణికులు నిద్రలోనే ఉంటారు. సీట్లలో మెలకువగా ఉన్నవారు లేదా ప్రమాదం జరిగిన వెంటనే తేరుకున్న వారు ప్రాణాలతో బయటపడే అవకాశం ఎక్కువగా ఉంటుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇక, అప్పర్ బెర్త్‌ల్లో ఉన్నవారు బయటపడటం చాలా క్లిష్టంగా ఉంటోందని అంటున్నారు. ఈ స్లీపర్ బస్సులు తొలుత పశ్చిమదేశాల్లో నడిపేవారు. సిటీల మధ్య వినోద ప్రయాణాల కోసం వీటిని వినియోగించేవారు. ఆ తర్వాత సాధారణ ప్రజా రవాణాలో ఇవి భాగమయ్యాయి. అయితే, వీటిల్లో జరుగుతోన్న ప్రమాదాల కారణంగా కొన్ని దేశాలు స్లీపర్ బస్సుల వినియోగాన్ని తగ్గించుకుంటున్నాయి. చైనాలో 2009 తర్వాత నుంచి 13 స్లీపర్ బస్సు ప్రమాదాలు జరిగి 252 మంది ప్రాణాలు కోల్పోయారు. దీంతో 2012లో వీటి రిజిస్ట్రేషన్లను చైనా నిలిపివేసింది.

# ఘోర బస్సు ప్రమాదం

## మంటల్లో కాలి బూడిదయిన బస్సు

## ప్రమాదంలో 19 నిండు ప్రాణాలు బుగ్గి

## బైకును ఢీకొని తగులబడ్డ బస్సు

## ప్రమాదం గుర్తించని డ్రైవర్లు

## బతికిబయటపడ్డ 22మంది



## పలువురికి గాయాలు..

## ఆస్పత్రిలో చికిత్స

## కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన

**కర్నూలు, అక్షరకలం ప్రతినిధి**





యాటకందని విషాదం..తెల్లవారు జామున ఏం జరిగిందో తెలుసుకునే లోపే 19 నిండుప్రాణాలు బుగ్గిగా మారాయి. నిద్రలోనే ప్రాణాలు హరీమన్నాయి. మంటల్లో బస్సు తగలుబడుతోందన్న విషయం తెలిసే లోపు ప్రాణాలు అనంతవాయువుల్లో కలిశాయి. ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదం నింపింది. మరెందరో ఆశలను బుగ్గి చేసింది. కర్నూలు జిల్లాలో జరిగిన ట్రావెల్ బస్సు దుర్ఘటన కనీవినీ ఎరుగని విషాదాన్ని నింపింది. బస్సుకు మంటలు అంటుకుని బూడిదయ్యింది. బస్సులోనే ఈ 19మంది సజీవ దహనం అయ్యారు. తాము ఎక్కిన బస్సే శ్మశానవాటికి అవుతుందని...అందులో తాము సజీవ దహనం అవుతామని ఊహించని ఘటన ఇది. శుక్రవారం తెల్లవారుజాము సుమారు 2–3 గంటల సమయం. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తోంది. తాము వెళ్లాల్సిన చోటుకి సురక్షితంగా చేరుకుంటామనే నమ్మకంతో ప్రయాణికులు అంతా గాఢ నిద్రలో మునిగిపోయారు. ఒక్కసారిగా అనుకోని ప్రమాదం.. బైక్‌ను ఢీకొనడంతో బస్సులో మంటలు చెలరేగాయి. ప్రయాణికులు తేరుకునేలోపే మంటలు వ్యాపించి పొగ కమ్మేసింది. ఏం చేయాలో పాలుపోని స్థితిలో బస్సులోని అద్దాలు పగలగొట్టి కొందరు కిందకు దూకేశారు. మరికొందరు బస్సులోనే అగ్నికి ఆహుతైపోయారు. కర్నూలు శివారు చిన్నటేకూరులో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన ఈ దారుణమైన ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదం నింపింది. భయానకమైన ఘటనా స్థలి దృశ్యాలు ప్రమాద స్థాయిని కళ్లకు కడుతున్నాయి. కర్నూలు జిల్లాలో ఘోర ప్రమాదం తెలుగు రాష్ట్రాలను ఉలిక్కిపడేలా చేసింది. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగాయి. కర్నూలు శివారు చిన్నటేకూరులో జాతీయ రహదారి 44పై శుక్రవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ప్రమాద సమయంలో బస్సులో ఇద్దరు డ్రైవర్లు, 41 మంది ప్రయాణికులు కలిపి మొత్తం 43 మంది ఉన్నారు. వీరిలో 19 మంది సజీవ దహనం కాగా.. 22 మంది స్వల్పగాయాలతో బయటపడ్డారు. డ్రైవర్లలో ఒకరు పరారవగా.. మరొకరు పోలీసుల అదుపులో ఉన్నారు. బస్సు బైక్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. బస్సు ఢీకొన్న తర్వాత ద్విచక్రవాహనదారుడు కిందపడిపోయాడు. బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఆ సమయంలో బైక్‌లోని పెట్రోల్ లీక్ అవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయంలో గాఢ నిద్రలో ఉన్న ప్రయాణికులు తేరుకొని






హాహాకారాలు చేస్తూ కొందరు బయటపడగా, పలువురు మంటల్లోనే చిక్కుకున్నారు.. పోలీసులకు సమాచారం రావడంతో హుటాహుటిన అక్కడికి వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించారు. బస్సు మొత్తం పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల్లో ఎక్కువ మంది హైదరాబాద్ నగరానికి చెందిన వారు ఉన్నట్లు సమాచారం. ప్రమాదం నుంచి రామిరెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సత్యనారాయణ, శ్రీలక్ష్మి, నవీన్‌కుమార్, అఖిల్, జష్మిత, అకీర, రమేష్, జయసూర్య, సుబ్రహ్మణ్యం బయటపడ్డారు. హిందూపూర్‌కు చెందిన నవీన్ అనే యువకుడు బస్సు ప్రమాదంలో గాయాలైన వారిని ఆరుగురిని తన కారులో కర్నూలు ఆసుపత్రికి తరలించారు. పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమారెడ్డి బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి ఆగారు. పోలీసులకు ఆమె సమాచారం అందించడంతో వెంటనే వారు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# ఆపద్బాంధవుడు నవీన్

## ఆరుగుని కాపడిన యువకుడు

## కారులో ఆరుగుని హుటాహుటిన ఆస్పత్రికి తరలింపు

**కర్నూలు,¯, అక్షరకలం ప్రతినిధి**

జిల్లాలో ట్రావెల్స్ బస్సులో మంటలు చెలరేగి దగ్ధం కావడం తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదం నింపింది. ఈ సమయంలో ఓ యువకుడు సమయస్ఫూర్తి ప్రదర్శించి ఆరుగరిని కాపాడాడు. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు బయలుదేరిన వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సును బైక్ ఢీకొనడంతో చెలరేగిన మంటలు పలువురి ప్రాణాలను బలి తీసుకున్నాయి. ప్రమాద సమయంలో బస్సులో మొత్తం 39మంది ప్రయాణికులు ఉన్నారు. మంటల్లో చిక్కుకుని 19మంది సజీవ దహనం కాగా.. మిగతా ప్రయాణికులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. అద్దాలు పగలగొట్టి బస్సు నుంచి బయటపడిన కొందరు ప్రాణాలను దక్కించుకున్నారు. ప్రయాణికుల్లో కొందరిని నవీన్ అనే వ్యక్తి తన కారులో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. క్షతగాత్రుల పాలిట ఆపద్బాంధవుడిలా నిలిచారు. ఆ సమయంలో ఏం జరిగిందనే విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. హిందూపూర్ నుంచి నంద్యాలకు తాను వెళుతుండగా ఘటనా స్థలంలో బస్సు మంటల్లో దగ్ధమవుతూ కనిపించిందని నవీన్ చెప్పారు. బస్సులో నుంచి బయటపడ్డ ఆరుగురిని తన కారులో ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లినట్టు తెలిపారు. బస్సు చుట్టూరా మంటలు వ్యాపించాయని, వాహనాన్ని సమీపించే అవకాశమే లేకుండా పోయిందని వాపోయారు. రమేశ్ అనే ఓ ప్యాసెంజర్ బస్సు అద్దం పగలగొట్టుకుని బయటకు వచ్చినట్టు అతడు తెలిపారు. అది మనిషి పట్టేంత వెడల్పు కూడా లేకపోవడంతో కొందరికి గాజు గుచ్చుకుని గాయాలయ్యాయని వెల్లడించారు. ఆరుగురు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ఇక పుట్టపర్తి నుంచి హైదరాబాద్‌కు వస్తున్న హైమా రెడ్డి.. బస్సులో మంటలు చెలరేగడాన్ని చూసి పోలీసులు సమాచారం అందించారు. బస్సును బైక్ బలంగా ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. టూ వీలర్ నడుపుతున్న వ్యక్తి పక్కకు పడిపోగా బైక్ మాత్రం బస్సు కిందకు చొచ్చుకుపోయింది. ఈ క్రమంలో పెట్రోల్ లీక్ కావడంతో ఒక్కసారిగా చెలరేగిన మంటలు బస్సును దగ్ధం చేశాయి. బస్సు డ్రైవర్లలో ఒకరు పరారవ్వగా.. మరొకరు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నారు.

# కర్నూలు బస్సు దుర్ఘటనపై చంద్రబాబు సీరియస్

**అమరావతి,¯, అక్షరకలం ప్రతినిధి**

కర్నూలు బస్సు ప్రమాద ఘటన నేపథ్యంలో.. ఇతర రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులు, అధికారులతో సమగ్ర విచారణకు ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మృతుల వివరాలు గుర్తించి కుటుంబాలకు తక్షణ సాయం అందించాలని ఆదేశించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలన్నారు. ప్రైవేటు బస్సుల ఫిట్‌నెస్, సేఫ్టీ, పర్మిట్ తనిఖీలకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లాల్లో బస్సుల సాంకేతిక తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రమాదానికి నిర్లక్ష్యమే కారణమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాదానికి గురైన ప్రైవేటు బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, పర్మిట్ వివరాలపై పూర్తి నివేదికను కోరారు. అన్ని జిల్లాల్లో బస్సుల్లో సాంకేతిక తనిఖీలు చేపట్టాలని రవాణా శాఖకు ఆదేశాలు జారీచేశారు. ప్రమాదానికి కారణం.. నిర్లక్ష్యమని తేలితే కఠిన చర్యలు తప్పవని ట్రావెల్స్ బస్సు యాజమాన్యానికి సీఎం హెచ్చరికలు జారీ చేశారు. ప్రజల భద్రతే ప్రభుత్వానికి ప్రాధాన్యత, మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం త్వరితగతిన అందిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

# ప్రమాదంలో మొత్తం 19 మంది మృతి

## మృతుల్లో ఇద్దరు చిన్నారులు

## క్షతగాత్రులకు మంత్రులు అనిత తదితరుల పరామర్శ

## మృతుల కుటుంబాలకు 5లక్షలు..క్షతగాత్రుకలు 2లక్షల పరిహారం

## డిఎన్ఎ పరీక్షల ఆధారంగా ఆనవాళ్లు అప్పగింత

## డ్రైవర్లు ఇచ్చిన సమాచారం ఆధారంగా దర్యాప్తు

## వివరాలు వెల్లడించిన హోంమంత్రి అనిత

**కర్నూలు, అక్షరకలం ప్రతినిధి**

బస్సు ప్రమాద ఘటనలో 19 మంది ప్రాణాలు కోల్పోయినట్లు ఏపీ హోం మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు ఉన్నట్లు తెలిపారు. మృతుల్లో ఏపీ, తెలంగాణ నుంచి ఆరుగురు చొప్పున, ఒడిశా, బిహార్ నుంచి ఒక్కొక్కరు, తమిళనాడు, కర్ణాటక నుంచి ఇద్దరు చొప్పున ఉన్నారని వెల్లడించారు. మరొకరి మృతదేహం గుర్తించాల్సి ఉంది. కర్నూలు వ్యాస్ ఆడిటోరియంలో మంత్రులు అనిత, రాం ప్రసాద్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. బస్సులో 39 మంది పెద్దవాళ్లు, నలుగురు చిన్నారులతోపాటు గుర్తు తెలియని మరో వ్యక్తి ఉన్నట్లు చెప్పారు. ప్రమాదం నుంచి ఇద్దరు డ్రైవర్లు సహా 27 మంది బయటపడ్డారు. స్వల్ప గాయాలతో ఆస్పత్రుల్లో 12 మంది చికిత్స పొందుతున్నారని వివరించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హోం మంత్రి వెల్లడించారు. డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు చెప్పారు. డ్రైవర్ ఇచ్చిన ప్రాథమిక సమాచారం మేరకు ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీస్తున్నట్లు వెల్లడించారు. ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా పూర్తిగా కాలిపోయాయన్నారు. చనిపోయిన వ్యక్తుల డీఎన్ఏ ఆధారంగా వారి కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందజేస్తామన్నారు. ఈ ప్రమాదంపై 16 బృందాలతో అన్ని కోణాల్లో పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. డీఎన్ఏ పరీక్షల కోసం 10 ప్రత్యేక బృందాలు పని చేస్తాయన్నారు. ప్రమాదానికి కారణాలు అన్వేషించేందుకు మరో 4 బృందాలు, రసాయన విశ్లేషణ కోసం 2 బృందాలను ఏర్పాటు చేశామన్నారు. మంత్రి రాం ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీకి చెందిన మృతుల కుటుంబాలకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల ఆర్థిక సాయం ప్రకటించారు. బస్సు డ్రైవర్లిద్దరూ పోలీసుల అదుపులో ఉన్నట్లు కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. రోడ్డుపై పడి ఉన్న బైకును ఢీ కొట్టినట్లు బస్సు డ్రైవర్ చెప్పాడని, అంతకుముందే రోడ్డు ప్రమాదంలో బైక్ పడిపోయి ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. బైకు పైనుంచి బస్సు వెళ్లడంతో మంటలు చెలరేగాయని డ్రైవర్ చెప్పాడు. ప్రమాదానికి గల కారాణాలపై అన్ని కోణాల్లో విచారణ జరుగుతోందని ఎస్పీ వివరించారు. బస్సు ప్రమాదంలో గాయపడిన వారిని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి అనిత, రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి పరామర్శించారు. కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న వారిని మంత్రులు పరామర్శించి వారి పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. మంత్రుల వెంట డీజీపీ హరీశ్ గుప్తా, ఎమ్మెల్యేలు గౌరు చరితా రెడ్డి, దస్తగిరి ఉన్నారు.

### మంటలు గుర్తించి కిందకు దూకా ప్రాణాలతో బయటపడ్డ ఆకాశ్

**కర్నూలు,**

కర్నూలు జిల్లాలో వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఘోర ప్రమాదానికి గురి కావడంతో పలువురు సజీవదహనమైన సంగతి తెలిసిందే. ఈ ప్రమాద సమయంలో కొందరు ఎమర్జెన్సీ ఎగ్జిట్ నుంచి దూకి ప్రాణాలను కాపాడుకున్నారు. ప్రాణాలతో బయటపడిన ప్రయాణికుడు ఆకాశ్.. ప్రమాదం జరిగిన తీరును వివరించారు. తాను దీపావళికి హైదరాబాద్ వచ్చి తిరిగి బెంగళూరు వెళ్లేందుకు బస్సు ఎక్కినట్లు చెప్పారు. బస్సులో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చింది. హఠాత్తుగా లేచి చూడగా పెద్దఎత్తున మంటలు వచ్చాయి. వెంటనే బస్సు అద్దం పగలగొట్టి బయటకు దూకేశాను. నాతో పాటు బస్సులో నుంచి మరో ఇద్దరు బయటకు దూకారని ఆకాశ్ వివరించారు.

# ప్రపంచం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటోంది

### ఐక్యరాజ్య సమితి పనితీరు అందుకు తగ్గట్లుగా లేదు

### భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్



**న్యూఢిల్లీ,**

:ప్రస్తుతం ప్రపంచం క్లిష్ట పరిస్థితుల్లోకి వెళ్తుందని భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ అన్నారు. ఐక్యరాజ్య సమితి నిర్ణయాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. దాని నిర్ణయాలు ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించలేవని వ్యాఖ్యానించారు. ఈక్రమంలో యూఎన్‌లో అంతా సరిగా లేదన్నారు. ఐరాసలో అర్థవంతమైన సంస్కరణలు జరగాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది అత్యవసరమైనప్పటికీ.. యూఎన్‌లో మార్పులు జరిగేలా ఆ సంస్కరణలు ఉండాలన్నారు. ఐరాసకు భారత్ ఎప్పుడూ బలమైన మద్దతుదారుగానే ఉంటుందని.. అలాగే కొనసాగుతుందని తెలిపారు. కానీ.. యూఎన్ నిర్ణయాలు దాని సభ్యత్వాన్ని, ప్రపంచ ప్రాధాన్యాలను ప్రతిబింబించవని వ్యాఖ్యానించారు. ఐరాస 80వ వార్షికోత్సవం నేపథ్యంలో పోస్టల్ స్టాంపు విడుదల చేసిన సందర్భంగా భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ మాట్లాడారు. వివాదాల యుగంలో శాంతి అనేది అవసరమని జై శంకర్ పేర్కొన్నారు. ఇటీవల మైనారిటీల రక్షణకు, భావ ప్రకటన, మీడియా స్వేచ్ఛా హక్కులు కాపాడేందుకు భారత్ సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలంటూ ఐరాస మానవ హక్కుల కమిషన్ ప్రస్తుత ఛైర్మన్‌గా ఉన్న స్విట్జర్లాండ్ వ్యాఖ్యానించింది. దీనికి భారత్ దీటుగా బదులిచ్చింది. ఆ దేశం జాత్యహంకారం, క్రమబద్ధమైన వివక్ష, విదేశీయులపై విద్వేషం వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కొంటున్న విషయాన్ని ప్రస్తావించింది. ముందు వాటిని పరిష్కరించుకోవడంపై దృష్టిపెట్టాలని సూచించింది. మరోవైపు.. పహల్గాంలో పౌరులపై జరిగిన ఉగ్రదాడిని ప్రపంచవ్యాప్తంగా ఖండించినప్పటికీ.. పాకిస్థాన్ తన వక్రబుద్ధిని మార్చుకోలేదు. యూఎన్ సమావేశాల్లో పదేపదే కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించడంతో పాటు భారత్‌పై నిందలు మోపే ప్రయత్నాలు చేస్తుంది. అయితే, భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతుంది. ఈ పరిణామాల నేపథ్యంలో జై శంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. ఇక, గురువారం యూఎన్‌లో జరిగిన సమావేశాల్లో పాక్ దౌత్యవేత్తలు ఉగ్రవాదులను స్వాతంత్ర్య సమరయోధులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. అయితే, భారత్ వీటిని తీవ్రంగా వ్యతిరేకించింది.

# భారత సంతతి వ్యక్తిపై మూన్‌లైటింగ్ ఆరోపణలు

### కేసు రుజువయితే 15 ఏళ్ల జైలు ఖరారు

**వాషింగ్టన్,**

భారత సంతతికి చెందిన మెహుల్ గోస్వామి అనే వ్యక్తి అమెరికాలో అరెస్టయ్యాడు. మూన్‌లైటింగ్ చేయడమే అతడి అరెస్టుకు కారణం. ఒక వ్యక్తి సాధారణ ఉద్యోగ సమయం తర్వాత కూడా మరో ఉద్యోగం చేయడాన్ని మూన్‌లైటింగ్ అంటారు. న్యూయార్క్ వాసి అయిన గోస్వామి న్యూయార్క్ స్టేట్ ఆఫీస్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సర్వీసెస్‌లో పనిచేస్తున్నాడు. ఇది అతడి ప్రాథమిక ఉద్యోగం. ఈ సమయంలో అతడు మాల్టాలోని గ్లోబల్‌ఫౌండ్రీస్ సెమీకండక్టర్ కంపెనీలో కాంట్రాక్టర్‌గా కూడా విధులు నిర్వహిస్తున్నాడు. 2022 నుంచి అతడు ఇందులో కాంట్రాక్టర్‌గా ఉన్నాడు. ఇ మెయిల్‌ల ఆధారంగా గోస్వామి మూన్‌లైటింగ్‌కు పాల్పడుతున్నట్లు అధికారులు గుర్తించారు. రాష్ట్ర నిధుల్లోంచి దాదాపు రూ.44 లక్షలు దొంగతనం కూడా చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వర్తించాల్సిన సమయంలోనే.. ప్రైవేటు కంపెనీ కోసం పనిచేస్తుండటంతో అక్టోబరు 15న అధికారులు అతడిని అరెస్టు చేశారు. 'నిజాయతీగా సేవ చేసేందుకే ప్రభుత్వ ఉద్యోగులకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు. గోస్వామి దాన్ని తీవ్రంగా ఉల్లంఘించాడు. రాష్ట్రం కోసం పనిచేస్తున్నా అని చెప్పుకుంటూ.. మరో కంపెనీ కోసం పూర్తి సమయం కేటాయించాడు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బుతో సహా ప్రజా వనరులను దుర్వినియోగం చేయడమే' అని ఇన్‌స్పెక్టర్ జనరల్ లూసీ లాంగ్ పేర్కొన్నారు. ఇటీవల అధికారులు గోస్వామిని కోర్టులో హాజరుపరచగా.. అతడు బెయిల్ లేకుండానే విడుదలయ్యాడు. అయితే, కేసు దర్యాప్తు ఇంకా కొనసాగుతుంది. ఇందులో నేరం రుజువైతే అతడికి 15 ఏళ్లు జైలు శిక్ష పడుతుంది. ఇక, గోస్వామి అరెస్టు నేపథ్యంలో మూన్‌లైటింగ్ గురించి మరోసారి చర్చ జరుగుతుంది.

# ఎన్డీఏ అంటే వికాసం...

### ఇండియా కూటమి వినాశనం

### బీహార్ ఎన్నికల ప్రచారంలో జెపి నడ్డా విసుర్లు

**పాట్నా,**

:బిహార్ ఎన్నికలను ఎన్డీయే 'వికాసానికి', ఇండియా కూటమి 'వినాశనానికి' మధ్య జరుగుతున్న పోరుగా భాజపా అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జేపీ నడ్డా పేర్కొన్నారు. భాగస్వామ్య పక్షాలను అంతం చేసే పరాన్నజీవి పార్టీగా కాంగ్రెస్‌పై విరుచుకుపడ్డారు. లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ.. రంగ్‌దారీ (దోపిడీ), జంగల్‌రాజ్ (ఆటవిక పాలన), దాదాగిరీ (దౌర్జన్యం)లకు ప్రతీక అని విమర్శించారు. బిహార్‌లోని ఔరంగాబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. తాను పట్నాలోనే పుట్టానని, బిహార్‌లోనే 20 ఏళ్లు గడిపానని.. ఆర్జేడీ చీకటి యుగం గురించి తనకు తెలుసని కేంద్ర మంత్రి నడ్డా పేర్కొన్నారు. యువతకు ఉపాధి కల్పిస్తామని, వలసలను అడ్డుకుంటామని తేజస్వీ యాదవ్ ఇచ్చిన హామీలు.. 'భూమికి ఉద్యోగం కుంభకోణం'లో ఆర్జేడీ ప్రమేయాన్ని గుర్తుచేస్తున్నాయన్నారు. మాజీ గ్యాంగ్‌స్టర్ షహబుద్దీన్ తనయుడు ఒసామాకు రఘునాథ్‌పుర్ నుంచి టికెట్ ఇవ్వడంపై మండిపడ్డారు. బిహార్ విషయంలో ఆ పార్టీకి ఎంత శ్రద్ధ ఉందో ఇది తేటతెల్లం చేస్తోందన్నారు. తేజస్వీ యాదవ్ ఆచరణలో సాధ్యం కాని హామీలు ఇస్తున్నారని భాజపా ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి రవిశంకర్ ప్రసాద్ విమర్శించారు. 2.6 కోట్ల మందికి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని తేజస్వీ చెబుతున్నారు. దీనికి రూ.12



లక్షల కోట్లు అవసరం అవుతాయి. రాష్ట్ర మొత్తం బ్జడెట్ దాదాపు రూ.3 లక్షల కోట్లు. మరి ఎక్కడి నుంచి ఉద్యోగాలు కల్పిస్తారని ఓ మీడియా సమావేశంలో ప్రశ్నించారు. ఓటర్లకు ఆర్జేడీ తప్పుడు వాగ్దానాలు ఇస్తోందని, ఆ పార్టీని రాష్ట్ర ప్రజలు విశ్వసించరని చెప్పారు.

# మన మహిళల వద్ద 24 నుంచి 25వేల టన్నుల బంగారం

### నెటిజన్ పోస్ట్‌పై స్పందించిన ఆనంద్ మహీంద్రా



**న్యూఢిల్లీ,**

:కొన్ని రోజులుగా భారత్‌లో బంగారం వార్తలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. భారత ప్రజలకు మరీ ముఖ్యంగా మహిళలకు పసిడి అంటే మక్కువ ఎక్కువ. వారివద్ద 24వేల నుంచి 25వేల టన్నుల బంగారం ఉందని, అది అమెరికా, జర్మనీ వంటి దేశాల వద్ద ఉన్న పుత్తడి కంటే ఎంతో ఎక్కువ అని ఓ నెటిజన్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మంచి ఉద్దేశంతో పాటు ఆలోచింపజేసేలా ఉండే సందేశాలను ప్రముఖ వ్యాపారవేత్త ఆనంద్ మహీంద్రా సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. తాజాగా చిన్ననాటి అనుభవాన్ని నెటిజన్లతో పంచుకున్నారు. భారత ప్రజల ఐక్యతను ప్రతిబింబించిన సందర్భాన్ని వెల్లడించారు. ఓ నెటిజన్ వేసిన అంచనాకు సంబంధించి ఆనంద్ మహీంద్రా స్పందించారు. 'ఆకట్టుకునే గణాంకాలు' అంటూ బదులిచ్చిన ఆయన.. ఈ గణాంకాలు 60 ఏళ్ల క్రితం దేశ ప్రజల సాటిలేని దాతృత్వాన్ని గుర్తుచేస్తున్నాయి. 1962లో చైనాతో యుద్ధం నడుస్తోంది. అందుకు కావాల్సిన నిధుల కోసం కేంద్ర ప్రభుత్వం నేషనల్ డిఫెన్స్ ఫండ్‌ను ఏర్పాటుచేసి, దేశ రక్షణ చర్యల కోసం బంగారం, ఆభరణాలు విరాళంగా ఇవ్వాలని పౌరులను కోరింది. ఈనాటి ధరల ప్రకారం వేల కోట్ల రూపాయల విలువైన పుత్తడిని సేకరించారు. ఒక్క పంజాబ్ నుంచే 252 కిలోల బంగారం విరాళంగా అందిందట. అప్పుడు నా వయసు ఏడు సంవత్సరాలు. ప్రజలు విరాళాలు ఇవ్వాలని కోరుతూ కొన్ని ప్రభుత్వ ట్రక్కులు ముంబయి వీధుల్లో తిరుగుతున్నాయి. అప్పుడు నేను మా అమ్మతో కలిసి బయటే నిలబడి ఉన్నాను. ఆ పిలుపు విన్న నా తల్లి బంగారు గాజులు, హారాలను ఒక గుడ్డలో చుట్టి ట్రక్కులోని వాలంటీర్లకు అందించింది. ఎంతో నిశ్శబ్దంగా తనకు ఉన్నంతలో దాతృత్వాన్ని చాటుకుంది. ఆ దృశ్యం నా మనసులో అలా ముద్రించుకుపోయింది. ఆ స్థాయిలో స్వచ్ఛంద ఉదారతను చాటుకునే సందర్భం మరొకటి ఉంటుందా..? అని అప్పుడప్పుడు ఆశ్చర్యం వేస్తుంటుంది. దేశం ఎలాంటి పరిస్థితుల్లోనైనా తట్టుకొని నిలబడగలిగే సామర్థ్యం విధానపరమైన చర్యలపై మాత్రమే గాకుండా ప్రజల సమష్టి సంకల్పంపైనా ఆధారపడి ఉంటుంది. అందుకు ఇదొక ఉదాహరణ అని మహీంద్రా వెల్లడించారు. ఈ విరాళాలు దేశభక్తిని చాటుకున్న సందర్భం మాత్రమే కాదని దేశ ప్రజల ఐక్యత, విశ్వాసానికి చిహ్నమని రాసుకొచ్చారు. ఇటీవల కాలంలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు పెంచుకుంటోంది. ఆ నిల్వల మొత్తం 880 మెట్రిక్ టన్నులు దాటేసింది. గత నెల 26వ తేదీ నాటికి ఈ బంగారం విలువ 95.02 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.8.36 లక్షల కోట్లు). ఆర్‌బీఐ వద్ద ఉన్న 700.24 బిలియన్ డాలర్ల విదేశీ మారకపు ద్రవ్యంలో ఈ మొత్తం 13.5 శాతానికి సమానం. ప్రస్తుతం పది గ్రాముల బంగారం ధర రూ.లక్ష పైనే ఉన్న సంగతి తెలిసిందే. అయితే భారతీయులు ప్రతి సందర్భం లోనూ ఇలా ఐక్యతను చాటుతూ తమవద్ద ఉన్న బంగారాన్ని దేశం కోసం ఇచ్చిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి.

# నేడే నాగుల చవితి పర్వదినం

### పుట్టలో పాలు పోయడం ఆచారం



హిందూ సంప్రదాయంలో పండగలకు, ఆచారాలకు విశేష ప్రాధాన్యం ఉంది. కార్తీక మాసంలో వచ్చే అనేక పర్వదినాలు, పూజలు ఇందుకు నిదర్శనం. ఇందులో భాగంగా శనివారం వచ్చే నాగులచవితికి గాను పాములకు పాలు పోయడం అన్నదానికి విశేషమైన ప్రాధ్యాన్యత ఉంది. పాములను పూజించడం హిందూ ఆచారంలో ఓ భాగం. అయితే.. దీపావళి అమావాస్య తర్వాత వచ్చే కార్తీక శుద్ధ చతుర్థి నాడు నాగుల చవితి పండుగను జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ శుద్ధ పంచమి రోజు కూడా జరపుకుంటారు. కానీ తెలుగు రాష్టాల్ల్రో కార్తీక మాసంలో నాగుల చవితి పండుగ ఆచరిస్తారు. ఈ ఏడాది ఈ నాగుల చవితి ఈ నెల 25న అంటే శనివారం జరుపుకోనున్నారు. వ్యవసాయానికి దన్నుగా పాములు సహాయకారికగా ఉంటాయని ప్రతీతి. ముఖ్యంగా పంటలు నాశనం చేసే ఎలుకలను పాములు పట్టుకుని తింటాయి. ఇలా పాములకు కృతజ్ఞతగా చవితి రోజు పుట్టలో ఆలు పోయడమనే ఆచారం పుట్టిందని అంటారు. ప్రకృతి, జంతువుల పట్ల గౌరవ సూచికంగా కూడా వేడుకను చేసుకుంటారు. నాగ దేవతల పూజకు శుభ ముహూర్తం అంటూ ఏదీ ఉండదు. వేకువ జామున లేచి పుట్టలో పాలు పోయడమే ఆచారంగా వస్తోంది. నాగుల చవితి పండుగ రోజు భక్తులు పుట్టలో ఆవు పాలతో పాటు గుడ్లు వేస్తారు. చలిమిడి, చిమ్మిరి నైవేద్యంగా చేసి నాగదేవతకు సమర్పిస్తారు. అలాగే జంట నాగుల విగ్రహాలకు పాలు, పసుపు, కుంకుమతో అభిషేకం చేస్తారు. మహిళలు సౌభాగ్యం కోసం, సంతానప్రాప్తి కోసం సర్పపూజ చేస్తారు. నాగుల చవితి రోజు నాగదేవతను పూజించడం వల్ల రాహువు గ్రహం యొక్క దుష్ప్రభావాలను తగ్గించుకోవచ్చన్న ప్రచారం కూడా ఉంది. అలాగే కుజ దోషం, కాల సర్ప దోషాలు తొలగిపోతాయని నమ్మకం.



ఇక పురాణాల ప్రకారం నాగుల చవితి పండుగ గురించి అనేక కథలు ప్రాచుర్యంలో ఉన్నాయి. దాదాపు ప్రతి దేవాలయం లో నాగేంద్రుని విగ్రహాలు కనిపిస్తూ ఉంటాయి. అయితే నాగుల చవితి రోజున నాగేంద్రుడు పరమేశ్వరుడికి వాసుకిగా, శ్రీమహావిష్ణువుకి ఆదిశేషుగా మారి తోడుగా ఉంటాడట. అందుకే ఈ పవిత్రమైన నాగుల చవితి రోజున భక్తులందరూ నాగదేవతను పూజిస్తే సర్వరోగాలు తొలగిపోతాయని నమ్మకం. అంతే కాకుండా ఈ రోజున సంతానం లేని దంపతులు నాగారాధన చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందని కూడా భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు. నాగదోషం, రాహు కేతు దోషాలు ఉన్న వారు కూడా నాగుల చవితి రోజున నాగేంద్రుడిని పూజిస్తే దోషాలన్నీ తొలగిపోతాయని విశ్వసిస్తారు.

# నేరాల రేటులో ముందున్న డబుల్ ఇంజన్ సర్కార్లు

### బిజెపి పాలిత రాష్టాల్ల్రో అవినీతిపై ప్రశ్నించని మోడీ

### మేము అధికారంలోకి వస్తే అవినీతిరహిత పాలన ఇస్తాం

### మోడీ జంగల్ రాజ్ వ్యాఖ్యలకు ఘాటుగా సమాధానం

**పాట్నా,**

నేరాల రేటులో భాజపా పాలిత రాష్టాల్రే ముందువరుసలో ఉన్నాయని, అక్కడ వారు ఏం చేస్తున్నారని తేజస్వి యాదవ్ ప్రశ్నించారు. మహాగఠ్‌బంధన్ ఈ నిరుపయోగమైన డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కూలదోస్తుందన్నారు. ఒక ఇంజిన్ అవినీతిమయమైందని, మరో ఇంజిన్ నేరపూరితమైందని దుయ్యబట్టారు. బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్రమోదీ విమర్శించిన సంగతి తెలిసిందే. దానిపై తాజాగా మహాగఠ్‌బంధన్ సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ స్పందించారు. తమ కూటమి అధికారంలోకి వస్తే.. అవినీతి రహిత పాలన అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు బిహార్ రాజధాని పట్నాలో మాట్లాడారు. నీతీశ్ కుమార్ ప్రభుత్వం పాల్పడిన 55 కుంభకోణాల గురించి ప్రధాని మోదీనే వెల్లడించారు. ఆ అవినీతిపై ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు..? మోసాలు జరుగుతున్నప్పుడు, ఎలాంటి చర్యలు లేనప్పుడు దానిని జంగల్ రాజ్ అంటారని ఎత్తి పొడిచారు. ఆర్జేడీ తేజస్వి వ్యాఖ్యల వేళ.. భాజపా స్పందించింది. ఆయన్ను అవినీతిపరుడని కేంద్ర మంత్రి నిత్యానంద్‌రాయ్ అభివర్ణించారు. అవినీతికి పర్యాయపదంగా మారిన వ్యక్తి దాని గురించి మాట్లాడుతుంటే షాకింగ్‌గా ఉంది. అపారమైన సంపదను కూడబెట్టుకున్న ఈ కుటుంబం వల్ల బిహార్ వెనక్కి వెళ్లిపోయిందని వ్యాఖ్యలు చేశారు. యాదవ్ కుటుంబసభ్యులు పలు కేసులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఈ విమర్శలు చేశారు. దీనికిముందు బిహార్ ప్రజలనుద్దేశించి మోదీ మాట్లాడుతూ.. ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారని ధ్వజమెత్తారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం !-

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కుని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు



ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్దిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది.

ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటి మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్ధులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు. రాజకీయాలను పక్కన ప ఎట్టి సమస్యలను అధిగమించే ప్రయత్నాలు ఇప్పటికైనా చేయాలి. దేశ రాజధాని కాలుష్యం నుంచి బయటపడేలా చేయాలి. రాజకీయాలకు ఇక కాలం చెల్లిందని పాలకులు, ప్రతిపక్షాలు గుర్తించి ఉమ్మడిగా కాలుష్య నివారణకు పాటుపడాలి.

## దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

**భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



**వలిగొండ అక్టోబర్ 24 అక్షరకలం**

:పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నెమిలకాల్వ సమీపంలోని వెంకటేశ్వర శ్రీ సాయి స్పిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు రూ.8,110 మద్దతు ధర పొందాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని యాజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి,చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,డీఎంఓ సబిత,సిసిఐ అధికారి సంతోష్,ఏవో అంజనేదేవి,మార్కెట్ కమిటి చైర్మన్ భీమా నాయక్,వైస్ చైర్మన్ మల్లారెడ్డి,తహసిల్దార్ దశరథ,మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,వాకిటి అనంతరెడ్డి,నూతి రమేష్,యుగేందర్ రెడ్డి, శివశాంత్ రెడ్డి బత్తిని సహదేవ్,కొండూరు సాయి,ఏఈఓ శృతి,జిపిఓ సాయి,శ్రీ వెంకటేశ్వర శ్రీ సాయి స్పిన్నింగ్ మిల్లు యజమాని సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## 27 వరకు కేయూ డిగ్రీ పరీక్ష ఫీజు గడువు పెంపు

**బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్, ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్**





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24:**

కాకతీయ విశ్వవిద్యాలయం డిగ్రీ 1, 3, 5 సెమిస్టర్ల పరీక్ష ఫీజు గడువు అక్టోబర్ 27 వరకు పొడిగించినట్లు జిల్లాలోని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పరీక్షల నిర్వహణ కోఆర్డినేటర్, కళాశాల ప్రిన్సిపాల్, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కాంపల్లి శంకర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు విశ్వవిద్యాలయ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు తొలుత అక్టోబర్ 23 వరకు ఉండగా, ఆ గడువు ముగియడంతో మరో నాలుగు రోజులు పెంచి అక్టోబర్ 27 వరకు ఫీజు ఆన్లైన్ లో స్వీకరిస్తున్నట్లు వివరించారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదివి, రెగ్యులర్, బ్యాక్లాగ్ విద్యార్థిని, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. పరీక్ష ఫీజును ఆన్లైన్లో మీ సేవ సెంటర్ లో చెల్లించి, ఆ రశీదులను కళాశాలలో ఇచ్చే దరఖాస్తుతో జత చేసి, కార్యాలయ విభాగంలో అందజేయాలని తెలిపారు. మరిన్ని వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

## మెగా జాబ్ మేళాకు వస్తున్న స్పందన దృష్ట్యా జాబ్ మేళా మరో రోజు పొడిగింపు.

**ఇప్పటికే 36000 మంది జాబ్ మేళాకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారు- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**మెగా జాబ్ మేళాకు వస్తున్న విశేష స్పందన దృష్ట్యా రెండో రోజు కూడా కొనసాగుతుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు.**



**సూర్యాపేట, అక్షరకలం**

శుక్రవారం హుజూర్నగర్ లోని పెర్ల్ ఇన్ఫినిటీ ఇంటర్ నేషనల్ స్కూల్ లో నిర్వహించే జాబ్ మేళా ఏర్పాట్లను పరిశీలించి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ... తమ ప్రభుత్వం ఏర్పడి 20 నెలలు పూర్తయిన సందర్భంగా 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలు యువతకు కల్పించడం జరిగిందని, ప్రైవేటులో మారు మూల గ్రామీణ ప్రాంత యువతి, యువకులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జాతీయ స్థాయిలో పెద్ద పెద్ద కంపెనీలు హుజూర్నగర్ కు తరలిరానున్నాయని, వాటితో పాటు, ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంట్, ఫార్మా, మ్యానుఫ్యాక్చరింగ్ కంపెనీలు కూడ ఈ మెగా జాబ్ మేళాలో పాల్గొనడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే 36,000 వేల మందికి పైగా నిరుద్యోగులు జాబ్ మేళాలో పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ,తెలంగాణ, ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఈ స్థాయిలో జాబ్ మేళా జరిగి ఉండదని నిరుద్యోగ సమస్య నిర్మూలనకు ఈ ప్రాంతంలో ప్రైవేట్ స్థాయిలో ఉద్యోగం కనిపించడమే లక్ష్యంగా ఈ జాబ్ మేళాను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కనీ విని ఎరుగని రీతిలో నిరుద్యోగులు జాబ్ మేళాకు తరలి వస్తున్న దృష్ట్యా రద్దీ పెరగకుండా క్రమబద్ధీకరించడంతో పాటు, ప్రతీ నిరుద్యోగి జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవకాశం ఇవ్వాలన్న తలంపుతో రెండో రోజు కొనసాగింపుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని చెప్పారు. అందువల్ల జాబ్ మేళాలో రిజిస్ట్రేషన్ చేసుకున్న యువతీ యువకులు రెండో రోజు కూడా హాజరు కావచ్చని అన్నారు. జాబ్ మేళాలో పాల్గొంటున్న 275 పై చిలుకు పరిశ్రమల వివరాలను కేటగిరీ వారిగా విభజించి పూర్తి వివరాలను ఫ్లెక్సీల ద్వారా ప్రదర్శన ప్రదర్శించడం జరుగుతుందని, జాబ్ మేళాకు హాజరయ్యే యువతీ యువకులకు ముందు రోజు అల్పాహారం, భోజనాది వసతి సౌకర్యాలు, మరుసటి రోజు ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుందని వెల్లడించారు. జాబ్ మేళాకు హాజరవుతున్న నిరుద్యోగులకు ఎక్కడ అసౌకర్యం కలుగ కుండా ఉండేలా వాలంటరీలతో క్రమ బద్దీకరణ ట్రాఫిక్ నియంత్రణ, స్టాల్స్ వద్ద తోపులాట, ఒత్తిడి జరగకుండా కు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని , జిల్లా యంత్రం కూడ మెగా జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్, ఎస్పీ నరసింహ, డి ఇ ఇ టి అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు బస్సు ప్రమాదంలో యాదాద్రి జిల్లా యువతి మృతి

**తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



వలిగొండ అక్టోబర్ 24 అక్షరకలం:యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వస్తాకొండూరు గ్రామానికి చెందిన మహేశ్వరం అనూష రెడ్డి (22) కర్నూలు బస్సు ప్రమాదంలో మృతి చెందడం చాలా బాధాకరమని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి,తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకు జరిగిన ఘోర అగ్ని ప్రమాదం పట్ల. బస్సులో ప్రయాణిస్తున్న ఇరవై మంది సజీవ దహనమై ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు. మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.

## అభివృద్ధి సంక్షేమంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

**వలిగొండ అక్టోబర్ 24 అక్షరకలం:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థికాభివృద్ధి,సంక్షేమం పై ప్రత్యేక దృష్టి సారించిందని,స్థానిక శాసన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలో రైతువేదికలో ఏర్పాటు చేసిన వివిధ గ్రామాలకు



చెందిన లబ్ధిదారులకు 59 కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల అభివృద్ధికి,సంక్షేమానికి,ఎంతో కృషి చేస్తుందని,గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఏ ఒక్క హామీ సక్రమంగా అమలు చేయలేదన్నారు,ప్రస్తుత ప్రభుత్వం ప్రజా పాలనలో బాగంగా ఎన్నికల హామీలతో పాటు కొత్తగా సన్న బియ్యం పంపిణీ,పేద ప్రజలకు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు,ఈ ప్రాంత రైతులకు చిర కాల కోరిక సాగు నీటి కాల్వలకు 500 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయించి,మ ఒడలంలోని పలు గ్రామాలకు గొలుసుకట్టు చెరువులు నింపామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అభివృద్ధి, సంక్షేమంతోపాటు అన్నివిధాల ఆదుకుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్ రెడ్డి,స్థానిక ఎంపిడిఓ జలంధర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ,డిప్యూటీ తాహాసిల్దార్ పల్లవి,మార్కెట్ కమిటీ చైర్మెన్ బీమా నాయక్,వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి,నూతి రమేష్,గూడూరు శివశాంత్ రెడ్డి,తుమ్మల యుగంధర్ రెడ్డి, చిలుగురి సత్తిరెడ్డి,కంకల కిష్టయ్యా కొండూరు సాయి, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**వలిగొండ అక్టోబర్ 24 అక్షరకలం:**

వలిగొండ మండలం టేకులసోమారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ హనుమంతరావు శుక్రవారం రోజున ఆకస్మిక తనిఖీ చేశారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులను పలు ప్రశ్నలు అడిగారు.స్కూల్ కి ఎంత మంది టీచర్స్ ఉన్నారు.పాఠ్యాంశాలు సకాలంలో బోధిస్తున్నారా అని అడిగారు.అదేవిధంగా 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.గత సంవత్సరం వార్షిక పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం ఎంత అని అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు అందరూ కూడా ఇప్పటినుండే వార్షిక పరీక్షల కోసం సన్నద్ధం కావాలని సూచించారు.రోజు స్కూల్ కి రావాలి.ఎట్టి పరిస్థితుల్లో కూడా సెలవులు పెట్టకూడదన్నారు.10 వ తరగతి అత్యధిక మార్కులు సంపాదిస్తే మీకు బాసర ట్రిపుల్ ఐటి లాంటి పెద్ద ఇనిస్టిట్యూట్లో సీటు లభిస్తుందని,దానితో మీ భవిష్యత్ బాగుంటుంది లైఫ్ లో స్థిర పడతారని,గత సంవత్సరంలాగే ఈ విద్యా సంవత్సరంలో కూడా అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు సైకిల్ బహుమతిగా ఇస్తూ మీ తల్లిదండ్రులకు సన్మానం చేస్తామన్నారు.

## మెగా జాబ్ మేళాకు విధులు కేటాయించిన గ్రామ పాలన అధికారులు, పంచాయతీ సెక్రటరీలు వారికి కేటాయించిన విధులు బాధ్యతాయుతంగా, సక్రమంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తేజాస్ నంద్ లాల్ పవర్

**సూర్యాపేట, అక్షర కలం**

శుక్రవారం హుజూర్నగర్ టౌన్ హాల్ లో రేపు, ఎల్లుండి 2 రోజులు జరిగే మెగా జాబ్ మేళా సందర్భంగా విధులు కేటాయించిన గ్రామ పాలన అధికారులు, పంచాయతీ సెక్రెటరీలను ఉద్దేశించి మాట్లాడుతూ విధులు కేటాయించిన ఉద్యోగులు సక్రమంగా ,బాధ్యతగా విధులు నిర్వహించాలని ,ప్రభుత్వ నోడల్ అధికారులుగా తమకు కేటాయించిన రిజిస్ట్రేషన్, ఇంటర్వ్యూ స్టాల్స్ వద్ద అభ్యర్థులకు సంబంధించిన అప్లికేషన్స్ అందజేయాలని, ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థి పేరు, సెల్ నెంబర్ నమోదు చేసుకోవాలని, వారి అర్హతను బట్టి వారిని ఆయా కంపెనీల స్టాల్స్ వద్దకు



పంపించాలని, కంపెనీవారు వారి అర్హతను బట్టి జాబ్ ఇస్తారని, జాబ్ వచ్చిన వారి పేరును, రాని వారి పేరును నమోదు చేసుకోవాలని చెప్పారు.జాబ్ మేళలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించడమే ఈ జాబ్ మేళా ఉద్దేశమని, అందుకుగాను కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి జాబ్ మేళాను విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ ఆర్డిఓ శ్రీనివాసులు, కోదాడ ఆర్డీవో సూర్యనారాయణ, డి ఇ ఇ టి అసిస్టెంట్ డైరెక్టర్ వంశీ పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక

# స్పోర్ట్స్



# భారత్‌పై ఆస్ట్రేలియా విజయం

### సిరీస్ కోల్పోయిన టీమ్ఇండియా
### సిరీస్ వశం చేసుకున్న ఆసీస్
### ఆదుకున్న రోహిత్, అయ్యర్!
### మరోసారి విఫలమైన కోహ్లి

ఆస్ట్రేలియా పర్యటనలో భారత్?కు వరుసగా రెండో ఓటమి ఎదురైంది. అడిలైడ్ వేదికగా జరిగిన రెండో వన్డేలోనూ టీమ్ఇండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్?లో ఆసీస్ 2 వికెట్ల తేడాతో నెగ్గింది. 265 పరుగుల లక్ష్య టార్గెట్?ను ఆసీస్ 8 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కూపర్ కొనోలీ (61 పరుగులు), మ్యాథ్యూ షార్ట్ (74 పరుగులు) హాఫ్ సెంచరీలతో రాణించారు. చివర్లో మిచెల్ ఓవెన్ (36 పరుగులు) మెరుపులు మెరిపించాడు. దీంతో ఆసీస్ 46.3 ఓవర్లలోనే టార్గెట్ అందుకుంది. భారత్ బౌలర్లలో అర్షదీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలో 2 వికెట్లు దక్కించుకున్నారు. అక్షర్ పటేల్, సిరాజ్ చెరో? 1 వికెట్ పడగొట్టాడు. తాజా ఫలితంతో మూడు వన్డేల సిరీస్?ను ఆస్ట్రేలియా ఇంకో మ్యాచ్? మిగిలి ఉండగానే 2-0 తేడాతో దక్కించుకుంది. గత ఆదివారం పెర్త్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్?లో 7 వికెట్ల తేడాతో నెగ్గిన ఆసీస్, తాజాగా అడిలైడ్ లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. దీంతో సిరీస్?లో వరుసగా రెండో విజయం నమోదు చేసింది. ఇక చివరిదైన నామమాత్రపు వన్డే అక్టోబర్ 25 (శనివారం) జరగనుంది. ఈ మ్యాచ్?కు సిడ్నీ క్రికెట్ గ్రౌండ్ వేదిక కానుంది. ఆసీస్ పర్యటనకు వెళ్లిన భారత్ కనీసం ఈ మ్యాచ్?లనైనా నెగ్గి పరువు కాపాడుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. స్పెషలిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని మాజీ క్రికెటర్లు చేసిన సూచనలు పట్టించుకోకుండా సేమ్ కాంబినేషన్‌తో బరిలోకి దిగిన గంభీర్ తగిన మూల్యం చెల్లించుకున్నాడు. ఆసీస్ స్పిన్నర్ ఆడమ్ జంపా 4 వికెట్లతో భారత్ పతనాన్ని శాసిస్తే.. భారత స్పిన్ ఆల్‌రౌండర్లు మూడు వికెట్లు మాత్రమే పడగొట్టారు. కుల్దీప్ యాదవ్ ఉండి ఉంటే మ్యాచ్ ఫలితం మరోలా ఉండేది. శుభ్‌మన్ గిల్ వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టాస్ ఓడిపోయాడు. ఇది కూడా భారత ఓటమికి కారణమైంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించగా.. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. విరాట్ కోహ్లి(0) మరోసారి తీవ్రంగా నిరాశపర్చాడు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. అనంతరం ఆస్ట్రేలియా 46.2 ఓవర్లలో 8 వికెట్లకు 265 పరుగులు చేసి గెలుపొందింది. మాథ్యూ షార్ట్(78 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లతో 74), కూపర్ కన్నోలీ(51 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 57 నాటౌట్) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్ రెండేసి వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, మహమ్మద్ సిరాజ్ చెరో వికెట్ పడగొట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సిడ్నీ వేదికగా శనివారం జరగనుంది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్ వరుసగా రెండు పరాజయాలు ఎదుర్కోవడంతో పాటు తొలి సిరీస్‌ను కోల్పోయాడు. ఆస్ట్రేలియాతో రెండో వన్డేలో టీమిండియా 265 పరుగుల లక్ష్యాన్ని నమోదు చేసింది. రోహిత్ శర్మ(97 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లతో 73), శ్రేయస్ అయ్యర్(77 బంతుల్లో 7 ఫోర్లతో 61) హాఫ్ సెంచరీలతో రాణించడంతో నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్లకు 264 పరుగులు చేసింది. అక్షర్ పటేల్(41 బంతుల్లో 5 ఫోర్లతో 44), హర్షిత్ రాణా(18 బంతుల్లో 3 ఫోర్లతో 24 నాటౌట్) విలువైన పరుగులు చేశారు. ఆసీస్ బౌలర్లలో ఆడమ్ జంపా(4/60) నాలుగు వికెట్లు తీయగా.. గ్జేవియర్ బార్ట్‌లెట్(3/36) మూడు వికెట్లు పడగొట్టాడు. మిచెల్ స్టార్క్‌కు ఓ వికెట్ దక్కింది. ఓవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు అక్షర్ పటేల్ తనదైన బ్యాటింగ్‌తో చెలరేగాడు. హాఫ్ సెంచరీకి చేరువైన అతన్ని జంపా పెవిలియన్ చేర్చాడు. నితీష్ కుమార్ రెడ్డి(8) నిరాశపర్చగా.. అర్ష్‌దీప్ సింగ్ సాయంతో హర్షిత్ రాణా జట్టు స్కోర్‌ను 250 ధాటించాడు. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. మూడో వికెట్‌కు 118 పరుగులు జోడించాడు. మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లి, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ-శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లి పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు



ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు. రెండో మ్యాచ్‌ను సొంతం చేసుకోవాలనే కసి భారత బౌలర్లలో ఏ కోశాన కనిపించలేదు. ప్రారంభం నుంచి బ్యాటర్లను నియంత్రించలేకపోయారు. ఆఖరులో సత్తా చాటినా కానీ అప్పటికే పరిస్థితి చేయిదాటిపోయింది. అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రానా, వాషింగ్టన్ సుందర్ తలా రెండేసి వికెట్లు తీయగా.. తెలంగాణ పోరడు మహ్మద్ సిరాజ్, అక్షర్ పటేల్ ఒక్కో వికెట్ పడగొట్టారు. మ్యాచ్‌ను కోల్పోయిన భారత్‌ను సిరీస్‌ను కూడా చేజార్చుకుంది. ఎల్లుండి జరగనున్న మూడో వన్డేలో విజయం సాధిస్తే పరువు నిలబెట్టుకున్నట్టు ఉంటుంది. మరి టీమిండయా ఏం చేస్తుందో వేచి చూడాలి.

# కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమి

### టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్




ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా వైఫల్యం కొనసాగుతోంది. వరుసగా రెండో మ్యాచ్‌లోనూ టీమిండియా ఓటమిపాలైంది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా అడిలైడ్ వేదికగా గురువారం జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆసీస్ 2 వికెట్ల తేడాతో భారత్‌ను ఓడించింది. ఈ గెలుపుతో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో సిరీస్ కైవసం చేసుకుంది. అయితే కీలక క్యాచ్‌లు వదిలేయడంతోనే ఓటమిపాలయ్యామని టీమిండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తెలిపాడు. మ్యాచ్ అనంతరం అధికార బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన శుభ్‌మన్ గిల్.. టాస్ ఓడిపోవడం పెద్దగా ప్రభావం చూపలేదన్నాడు.మేం పోరాడే లక్ష్యాన్నే నమోదు చేశాం. కానీ కీలక క్యాచ్‌లు వదిలేస్తే ఎంత పెద్ద లక్ష్యం ఉన్నా కాపాడుకోలేం. తొలి మ్యాచ్‌లో టాస్ గెలవడం కీలకం. కానీ ఈ మ్యాచ్‌లో టాస్ అంత కీలకం కాదు. ఎందుకంటే ఇరు జట్లు 50 ఓవర్లు ఆడాయి. 15-20 ఓవర్ల తర్వాత వికెట్ సెటిల్ అయ్యింది. రోహిత్ శర్మ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. సుదీర్ఘ విరామం తర్వాత వచ్చి ఇలాంటి ఇన్నింగ్స్ ఆడటం అంత సులువు కాదు. మ్యాచ్ ఆరంభంలో పిచ్ బ్యాటింగ్‌కు సవాలుగా ఉంది. కానీ రోహిత్ అద్భుతంగా ఆడాడు. నా అభిప్రాయం ప్రకారం అతను పెద్ద ఇన్నింగ్స్‌ను చేజార్చుకున్నాడు.'అని శుభ్‌మన్ గిల్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా మూడు కీలక క్యాచ్‌లు నేలపాలు చేసింది. నితీష్ కుమార్ రెడ్డి బౌలింగ్‌లో 24 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద మాథ్యూ షార్ట్ ఇచ్చిన క్యాచ్‌ను అక్షర్ పటేల్ నేలపాలు చేశాడు. 55 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద వాషింగ్టన్ సుందర్ బౌలింగ్‌లో సిరాజ్ క్యాచ్ నేలపాలు చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో 7 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద ట్రావిస్ హెడ్ ఇచ్చిన క్యాచ్‌ను నితీష్ కుమార్ రెడ్డి వదిలేసాడు. ఈ మూడు క్యాచ్‌లు పట్టి ఉంటే ఫలితం మరోలా ఉండేది. రెండు అవకాశాలతో మాథ్యూ షార్ట్ చెలరేగాడు. 74 పరుగులతో భారత్ పతనాన్ని శాసించాడు.

## చరిత్ర సృష్టించిన రోహిత్ శర్మ!

టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ చరిత్ర సృష్టించాడు. వన్డేల్లో ఆస్ట్రేలియా గడ్డపై ఆ జట్టుపై 1000లి పరుగులు చేసిన తొలి భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఆస్ట్రేలియాతో అడిలైడ్ వేదికగా జరుగుతున్న రెండో వన్డేలో హాఫ్ సెంచరీ చేయడం ద్వారా రోహిత్ ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో రోహిత్ శర్మ తర్వాత విరాట్ కోహ్లి(802), సచిన్ టెండూల్కర్(740), మహేంద్ర సింగ్ ధోనీ(684), శిఖర్ ధావన్(517) ఉన్నారు. కాగా రోహిత్ ఇప్పటి వరకు 275 వన్డేల్లో 11,184లి పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలతో పాటు 59 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అత్యధిక స్కోర్ 264. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఆశించిన ఆరంభం దక్కలేదు. ఒకే ఓవర్‌లో కెప్టెన్ శుభ్‌మన్ గిల్(9)తో పాటు



స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి(0) వెనుదిరిగాడు. బౌలింగ్‌కు అనుకూలంగా ఉన్న కండిషన్స్‌పై ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ తడబడ్డారు. ఆచితూచి ఆసీస్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 7వ ఓవర్ తొలి బంతికి శుభ్‌మన్ గిల్(9)ను క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చిన గ్జేవియర్ బార్ట్‌లెట్.. ఐదో బంతికి విరాట్ కోహ్లిని వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. దాంతో 17



పరుగులకే టీమిండియా రెండు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. క్రీజులోకి వచ్చిన శ్రేయస్ అయ్యర్‌తో కలిసి రోహిత్ శర్మ(73) జట్టును ఆదుకున్నాడు. 74 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్న రోహిత్ శర్మ.. స్టార్క్ బౌలింగ్‌లో క్యాచ్ ఔట్‌గా వెనుదిరిగాడు. దాంతో మూడో వికెట్‌కు నమోదైన 118 పరుగులు భాగస్వామ్యానికి తెరపడింది. ఇక తన 17 ఏళ్ల వన్డే క్రికెట్‌లోనే విరాట్ కోహ్లి వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం ఇదే తొలిసారి. సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగిన విరాట్ కోహ్లి వరుసగా రెండు మ్యాచ్‌ల్లో డకౌటవ్వడం అభిమానులను తీవ్రంగా నిరాశపర్చింది. పెర్త్ వేదికగా జరిగిన తొలి వన్డేలోనూ కోహ్లి డకౌట్ అయిన సంగతి తెలిసిందే. ఆ మ్యాచ్‌లో క్యాచ్ ఔట్ అయిన కోహ్లి.. తాజా మ్యాచ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు.

# విరాట్ ఖాతాలోకి చెత్త రికార్డ్

ఆస్ట్రేలియా సిరీస్?లో భారీ అంచనాల నడుమ రీ ఎంట్రీ ఇచ్చిన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి మరోసారి విఫలమయ్యాడు. వరుసగా రెండో మ్యాచ్?లోనూ పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాడు. దీంతో భారత్ 17 పరుగులకే 2 వికెట్లు కోల్పోయింది. ఈ క్రమంలో విరాట్ తన సుదీర్ఘ కెరీర్?లో అత్యంత చెత్త రికార్డును మూటగట్టుకున్నాడు. అదేంటంటే? ఈ సిరీస్?లో భారీ అంచనాలతో బరిలోకి దిగిన విరాట్ పెర్త్?లో జరిగిన తొలి వన్డేలో ఫెయిల్ అయ్యాడు. ఆ మ్యాచ్?లో 8 బంతులు ఆడి ఒక్క పరుగు చేయకుండానే ఔట్ అయ్యాడు. ఇక రెండో వన్డేలోనైనా ఆకట్టుకుంటాడని అందరూ ఆశించారు. కానీ అడిలైడ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్?లో విరాట్ నిరాశ పర్చాడు. కెప్టెన్ శుభ్?మన్ గిల్ (9) స్వల్ప స్కోరుకే వెనుదిరగడంతో, జట్టు స్కోర్ 17 పరుగుల వద్ద బ్యాటింగ్?కు వచ్చాడు. ఆసీస్ బౌలర్ జేవియర్ బార్ట్‌లెట్ వేసిన ఆరో ఓవర్లోనే భారత్?కు రెండు షాక్?లు తగిలాయి. తొలి బంతికి



గిల్ ఔట్ కాగా, ఆరో బాల్?కు విరాట్? పెవిలియన్?కు చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన నిమిషాల్లోనే కోహ్లి ఔట్ అయ్యాడు. జేవియర్ వేసిన ఆరో ఓవర్ ఐదో బంతికి విరాట్ పరుగులేమీ చేయకుండానే %ాదీఔ%గా విరాట్ ఔట్ అయ్యాడు. దీంతో అభిమానులు మరోసారి నిరాశ చెందారు. కాగా, విరాట్? 2008లో అరంగేట్రం చేశాడు. 17ఏళ్ల కెరీర్?లో ఇప్పటిదాకా 304 వన్డే మ్యాచ్?ల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించాడు. ఈ సుదీర్ఘ వన్డే కెరీర్?లో వరుసగా డకౌట్ అవ్వడం మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇంతకుముందు 2021లో అహ్మదాబాద్?లో జరిగిన టెస్టులో, %ు%20లో విరాట్ వరుసగా రెండుసార్లు డకౌట్?గా నిలిచాడు. అయితే ఆసీస్?తో వన్డే సిరీస్?లో డకౌట్ అవ్వడం ఇది విరాట్?కు రెండోసారి. ఓవరాల్?గా అంతర్జాతీయ క్రికెట్?లో విరాట్?కు ఇది 40వ డకౌట్. ఈ లిస్ట్?లో భారత మాజీ బౌలర్ జహీర్ ఖాన్ అగ్రస్థానంలో ఉన్నాడు. అతడు అన్ని ఫార్మాట్లలో కలిపి 43సార్లు డకౌట్ అయ్యాడు.ఆస్ట్రేలియాలో అడిలైడ్ మైదానం విరాట్?కు అచ్చొచ్చిన గ్రౌండ్. ఈ గ్రౌండ్?లో కోహ్లి ఇప్పటిదాకా అత్యంత విజయవంతమైన విదేశీ బ్యాటర్?గా ఉన్నాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి విరాట్ అడిలైడ్?లో 975 పరుగులు చేశాడు. ఇందులో 5 సెంచరీలు ఉండడం విశేషం. కానీ, ఈ మ్యాచ్?తో అడిలైడ్? గ్రౌండ్?లో తొలి డకౌట్ నమోదు చేశాడు.

## కోహ్లి ఆఖరి వన్డే ఆడేసినట్టేనా?

వన్డే సిరీస్‌లో విరాట్ కోహ్లి వరుసగా రెండోసారి డకౌట్ అయ్యాడు. పెర్త్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో 8 బంతులు ఎదుర్కొని ఖాతా తెరవకుండానే పెవిలియన్ చేరాల్సి వచ్చింది. ఈరోజు కోహ్లీకి బాగా కలిసి వచ్చిన పిచ్‌పై 4 బంతుల్లో 0 పరుగులకే వెనక్కి వచ్చాడు. స్టార్ బ్యాట్స్‌మన్ డ్రెస్సింగ్ రూమ్‌కి తిరిగి వెళుతుండగా, లైవ్ విజువల్స్ అతను ప్రేక్షకులకు గ్లౌవ్స్ చూపిస్తూ థాంక్స్ అన్నట్టు వెళ్తున్నట్టు కనిపించింది. ఒక విధంగా వీడ్కోలు పలికినట్లు చూపించాయి. ఈ చర్య ఇప్పుడు సోషల్ మీడియాలో అభిమానులలో రిటైర్మెంట్ ఊహాగానాలకు దారితీసింది. కోహ్లి ప్రేక్షకులకు వీడ్కోలు పలికినందుకు ఇంటర్నెట్ స్పందించింది ఈ సైగలను ప్రతిస్పందిస్తూ, %శ%లో ఒక అభిమాని ఇది ప్రేక్షకులకు కేవలం అంగీకారమా లేదా అతను రిటైర్ అయ్యే అవకాశం ఉందనే సంకేతమా అని ఆశ్చర్యపోయాడు. విరాట్ కోహ్లి ఇప్పటికే టీ20లు, టెస్ట్‌ల నుంచి రిటైర్ అయ్యాడు. ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే ఆడుతున్నాడు. మూడు మ్యాచ్‌ల వన్డే ఇంటర్నేషనల్ సిరీస్‌లో అడిలైడ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో వన్డే సిరీస్‌లో భారత్ 264 పరుగులు చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలో భయంకరంగా కనిపించింది, ముఖ్యంగా ఈ పర్యటనకు చాలా విరామం తర్వాత రోహిత్ శర్మ మొదటి మ్యాచ్‌లో కేవలం 8 పరుగులు మాత్రమే చేశాడు. ఈ మ్యాచ్‌లో దుమ్మురేపాడు. రాణించాల్సిన విరాట్ కోహ్లి, గిల్ ఫెయిల్ అయినా రోహిత్ శర్మ-శ్రేయస్ అయ్యర్ మంచి భాగస్వామ్యం నెలకొల్పారు. ఆస్ట్రేలియా జట్టు కెప్టెన్ మిచెల్ మార్ష్ టాస్ గెలిచిన తర్వాత భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించారు. ఓపెనర్లు శుభ్‌మాన్ గిల్, రోహిత్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభించారు. అయితే స్కోరు బోర్డుపై పరుగులు లేవని కెప్టెన్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుట్ అయ్యాడు. తర్వాత విరాట్ కోహ్లి పరుగులు చేయకుండానే వెనుదగిరిగాడు. కానీ రోహిత్ శర్మ, శ్రేయస్ అయ్యర్ ఇన్నింగ్స్ చక్కదిద్దారు. స్థిరమైన భాగస్వామ్యాన్ని నిర్మించారు. రోహిత్ 97 బంతుల్లో 73 పరుగులు, శ్రేయస్ 77 బంతుల్లో 61 పరుగులు చేశారు. అయితే వారు ఔటైన తర్వాత, వికెట్లు చాలా త్వరత్వరగా పడిపోయాయి. డెత్ ఓవర్లలో హర్షిత్ రాణా,అక్షర్ పటేల్ ధాటిగా ఆడి జట్టు స్కోరును 264 పరుగులకు చేర్చారు.

## శతక్కొట్టిన స్మృతి మంధాన, ప్రతికా రావల్

మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భాగంగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న కీలక మ్యాచ్‌లో టీమిండియా బ్యాటర్లు దుమ్మురేపారు. ఓపెనర్లు ప్రతికా రావల్(134 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 122), స్మృతి మంధాన(95 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్స్‌లతో 109) భారీ శతకాలతో చెలరేగారు. దాంతో ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన భారత మహిళల జట్టు వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి 48 ఓవర్లలో 2 వికెట్లకు 329 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్(51 బంతుల్లో 10 ఫోర్లతో 69 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో రాణించింది. న్యూజిలాండ్ బౌలర్లలో అమెలియా కేర్, సుజీ బేట్స్ చెరో వికెట్ తీసారు. సెమీ ఫైనల్ చేరాలంటే తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో భారత బ్యాటర్లు దుమ్మురేపారు. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాకు ఓపెనర్లు స్మృతి మంధాన, ప్రతికా రావల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడారు. 49 బంతుల్లో స్మృతి మంధాన హాఫ్ సెంచరీ సాధించగా.. ప్రతికా రావల్ 75 బంతుల్లో అర్ధశతకాన్ని అందుకుంది. అనంతరం మరింత ధాటిగా ఆడిన జోడీ వేగంగా పరుగులు రాబట్టింది. ముఖ్యంగా మంధాన భారీ సిక్సర్లతో విరుచుకుపడింది. 88




బంతుల్లో మంధాన శతకం సాధించగా.. ప్రతికా రావల్ 122 బంతుల్లో సెంచరీ పూర్తి చేసుకుంది. తొలి వికెట్‌కు 212 పరుగులు జోడించిన అనంతరం మంధానను సుజీ బేట్స్ క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేర్చింది. క్రీజులోకి వచ్చిన జెమీమా కూడా నిలకడగా ఆడగా.. ప్రతికా రావల్‌ను అమెలియా కేర్ ఔట్ చేశాడు. దాంతో రెండో వికెట్‌కు నమోదైన 76 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. హర్మన్‌ప్రీత్ కౌర్‌తో కలిసి జెమీమా చెలరేగింది.

# కోలిండియా స్థాయి పోటీల్లో రాణించాలి



**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 24:**

సింగరేణి క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో జరిగే పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి, రాణించి, సింగరేణి సంస్థకు, ఏరియాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఏరియా సీనియర్ పిఓ, క్రీడల గౌరవ కార్యదర్శి ఎం కార్తీక్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్, కేకే 5 గని పిట్ కార్యదర్శి గాండ్ల సంపత్ లు తెలిపారు. ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపిఎస్ అండ్ జిఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 61 వార్షిక క్రీడల్లో భాగంగా పట్టణంలోని స్థానిక సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో శుక్రవారం నిర్వహించిన అవుట్ డోర్ హాకీ పోటీలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై, పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎం కార్తీక్, కంది శ్రీనివాస్, గాండ్ల సంపత్ లు మాట్లాడుతూ, సింగరేణి సిఎండి ఎన్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు, కళాకారులు కోలిండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి, సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలో పని చేస్తున్న యువ ఉద్యోగులను, క్రీడలకు ప్రోత్సహించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శారీరక దృఢత్వానికి సైతం తోడ్పడతాయని తెలిపారు. ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారవుతారన్నారు. ఈ పోటీల్లో కేకే గ్రూప్ విజేతలుగా నిలువగా, కాసీపేట, శాంతిఖని గ్రూప్ రన్నర్స్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ, జనరల్ కెప్టెన్ శాఖ శ్రీనివాస్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



**వలిగొండ అక్టోబర్ 24 అక్షరకలం:**

పత్తి రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,గిట్టుబాటు ధర కల్పించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని నెమిలకాల్వ సమీపంలోని వెంకటేశ్వర శ్రీ సాయి స్పిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రైతులు నాణ్యమైన పత్తిని తీసుకొచ్చి ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాకు రూ.8,110 మద్దతు ధర పొందాలన్నారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు చేయాలని యాజమాన్యానికి సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రమణారెడ్డి,చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి,డీఎంఓ సబిత,సిసిఐ అధికారి సంతోష్,ఏవో అంజనేదేవి,మార్కెట్ కమిటి చైర్మన్ భీమా నాయక్,వైస్ చైర్మన్ మల్లారెడ్డి,తహసిల్దార్ దశరథ,మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి,వాకిటి అనంతరెడ్డి,నూతి రమేష్,యుగేందర్ రెడ్డి, శివశాంత్ రెడ్డి బత్తిని సహదేవ్,కొండూరు సాయి,ఏఈఓ శృతి,జిపిఓ సాయి,శ్రీ వెంకటేశ్వర శ్రీ సాయి స్పిన్నింగ్ మిల్లు యజమాని సురేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ మడిగెల రిజర్వేషన్లు ఖరారు:

**చిట్యాల:: (అక్టోబర్ 24) అక్షర కళ, ప్రతినిధి**

నల్గొండ జిల్లా చిట్యాల పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ వాణిజ్య మడిగలకు శుక్రవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో రిజర్వేషన్లను లాటరీ పద్ధతిలో ఖరారు చేశారు. పట్టణ కేంద్రంలోని భువనగిరి రోడ్డు లో నిర్మించిన మొత్తం 30 వాణిజ్య మడిగలకు ఇటీవల నోటిఫికేషన్ వెలువడించిన సంగతి విధితమే . అయితే మడిగలను ఎస్సీ, ఎస్టీ, బీసీ, వికలాంగులకు మరియు జనరల్ కు మొదటి అంతస్తు లో రిజర్వేషన్లను నిర్ణయించారు. క్రింద మడిగలు 15, మొదటి అంతస్తు 15 మడిగలను నిర్మించగా వాటిలో వికలాంగులకు1,ఎస్టీలకు 3, ఎస్సీలకు 5, బీసీలకు 9, రిజర్వేషన్ లను కల్పించగా జనరల్ కు 12 మడిగలను కేటాయించారు. అయితే లాటరీ చీటీల ద్వారా ఆయా వర్గాల రిజర్వేషన్ అభ్యర్థులకు పైన, కింద మడిగలను కేటాయించారు. క్రింద మడిగలను వికలాంగులకు1, ఎస్సీలకు 3, ఎస్టిలకు 2, బీసీలకు 4, జనరల్ కు 4 కేటాయించగా మొదటి అంతస్తులో ఎస్టీలకు 1, ఎస్సీలకు 2, బీసీలకు 4, జనరల్ కు 8, కేటాయించి లాటరీ పద్ధతిలో చైర్మన్ నర్ర వినోద మోహన్ రెడ్డి మడిగలకు రిజర్వేషన్ లను కల్పించారు. ఇందులో క్రింది షాపులలో వికలాంగులకు షాప్ నెంబర్ 12, ఎస్టీలకు షాప్ నెంబర్ 3, 15 ఎస్సీలకు షాప్ నెంబర్ 7, 10, 13 బీసీలకు షాప్ నెంబర్ 1, 2, 4, 6,14 మరియు జనరల్ కు షాప్ నెంబర్ 5, 8, 9,



11 షాపులను కేటాయించగా మొదటి అంతస్తులో ఎస్టిలకు షాప్ నెంబర్ 25, ఎస్సీలకు షాప్ నెంబర్ 17, 21 బీసీలకు షాప్ నెంబర్ 16, 24, 28, 29 మరియు జనరల్ కు షాప్ నెంబర్ 18, 19, 20, 22, 23, 26, 27, 30 లను నిర్ణయించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయ కార్యదర్శి రాచమల్ల జానయ్య మాట్లాడుతూ, శనివారం ఉదయం 11:30 కు స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో దరఖాస్తు చేసుకున్న వారి సమక్షంలో బహిరంగ వేలం పాట ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుడు మాత్రమే తన ఒరిజినల్ ఆధార్ కార్డును తీసుకురావాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఐతరాజు యాదయ్య, డైరెక్టర్లు బూరుగు కిష్టయ్య, గార యాదయ్య, మార్కెట్ మడిగలకు దరఖాస్తు చేసుకున్న సభ్యులు మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు..

# పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

## బెల్లంపల్లి 1 టౌన్ సిఐ కే శ్రీనివాస్ రావు

## పోలీసుల విధులపై అవగాహన కొరకే ఓపెన్ హౌస్ కార్యక్రమం





**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24:**

పోలీసులపై ప్రజల్లో ఉన్న భయాన్ని, అపోహలను దూరం చేస్తూ, పోలీసుల విధులపై ప్రజలకు ముఖ్యంగా విద్యార్థులకు అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, పోలీస్ అమరవీరుల త్యాగాలు స్ఫూర్తి దాయకమని జిల్లాలోని బెల్లంపల్లి 1 టౌన్ సిఐ కే శ్రీనివాస్ రావు తెలిపారు. పోలీస్ అమర వీరుల సంస్మరణ వారోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని శుక్రవారం బెల్లంపల్లి 1 టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో పాఠశాల విద్యార్థులకు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించి, విద్యార్థులకు పోలీస్ కార్యకలాపాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో ఉండే రిసెప్షన్ వ్యవస్థ, కేసు డైరీలు, హిస్టరీ షీట్స్, స్టేషన్ లాకప్, స్టేషన్లో ఉపయోగించే ఆయుధాలు, డయల్ 100 వ్యవస్థ పని చేయు విధానం, పోలీసుల ముఖ్య విధులు, పోలీస్ యూనిఫామ్, ట్రాఫిక్ రూల్స్, నూతన చట్టాలు, ఇతర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పోలీసుల రోజువారి విధుల్లో అత్యంత కీలకంగా వ్యవహరించే కమ్యూనికేషన్ విధానము గురించి వివరించి, విద్యార్థులచే పోలీస్ కంట్రోల్ రూమ్ చేత మాట్లాడించారు. ఓపెన్ హౌస్ కార్యక్రమానికి హాజరైన విద్యార్థిని, విద్యార్థులు ఎంతో ఆసక్తి వ్యక్తపరుచుతూ పోలీసులతో కలిసి పోలీసు వ్యవస్థ పని తీరు గురించి తెలుసుకొని, ఆనందం వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా సిఐ కే శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, శాంతి భద్రత పరిరక్షణలో అమరులైన పోలీస్ త్యాగాలు, సేవలు భావి తరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు. చట్టాన్ని గౌరవించడం, ట్రాఫిక్ నియమాలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. సైబర్ నేరాల తీరు, సైబర్ మోసగాళ్ళ వలలో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం తోపాటు సైబర్ నేరానికి గురైతే 1930 నెంబర్ కు డయల్ చేయాల్సిందిగా సూచించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వాడకం వల్ల కలిగే అనర్థాలు, భయంకరమైన పరిణామాల గురించి హెచ్చరించి, వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన భరోసా కేంద్రం సేవలను, షీ టీం పనితీరు గురించి వివరించారు. పోలీస్ విధులు, ప్రజల రక్షణలో పోలీసుల సేవలు, యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ వంటి విభాగాల బాధ్యతలను క్లుప్తంగా వివరించారు. ఓపన్ హౌస్ లో భాగంగా విద్యార్థులకు పోలీసు వ్యవస్థ పనితీరును ప్రత్యక్షంగా పరిచయం చేశారు. స్టేషన్లో పనిచేసే సిబ్బంది విధులు, బాధితుల ఫిర్యాదు ఇచ్చే విధానం, దానిపై విచారణ జరిగే పద్ధతిని వివరించారు. అదేవిధంగా పోలీసులు వినియోగించే సాంకేతిక పరికరాలను, సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్ ప్రింట్ డివైస్, ట్రాఫిక్ ఎక్విప్మెంట్, ముఖ్యంగా డయల్ 100 విధానం గురించి క్లుప్తంగా వివరించి, కాల్ చేసిన వెంటనే పోలీసులు ఏ విధంగా స్పందిస్తారో వివరించారు. ఆయుధాల వినియోగాన్ని ప్రదర్శించి, విద్యార్థుల ప్రశ్నలకు అధికారులు సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జి రాకేష్, పోలీస్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పార్ట్‌టైమ్ ఉద్యోగం పేరుతో ఆన్‌లైన్ మోసం

**– సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: మందమర్రి ఎస్సై రాజశేఖర్**

**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 24 అక్షర కలం ప్రతినిధి:–**

ఇటీవల పార్ట్‌టైమ్ ఉద్యోగాలు లేదా ఆన్‌లైన్ టాస్క్‌ల పేరుతో జరుగుతున్న సైబర్ మోసాలపై ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని శుక్రవారం మందమర్రి ఎస్సై రాజశేఖర్ సూచించారు. మందమర్రి పట్టణం ఒకటవ జోన్ ప్రాంతానికి చెందిన యువకుడు గూగుల్ రివ్యూ మేనేజ్‌మెంట్ సంస్థలో ఉద్యోగం పేరుతో వచ్చిన వాట్సాప్ మెసేజ్‌కు స్పందించి, సులభంగా డబ్బు సంపాదించవచ్చనే అత్యాశతో 48,500/– రూపాయలు మోసపోయారు. ఈ సంఘటనలో



సైబర్ నేరగాళ్లు ముందుగా చిన్న టాస్క్‌లు (5– స్టార్ రేటింగ్ ఇవ్వడం) పూర్తి చేయించి, రూ. 200 వంటి స్వల్ప మొత్తాన్ని జీతంగా చెల్లించారు. ఆ తరువాత, ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి, ఇది చివరి ఆర్డర్ అని చెప్పి, బాధితుడిని పలు దఫాలుగా వారి ఖాతాలకు డబ్బు పంపమని ఒత్తిడి చేశారు. ఈ క్రమంలో ఆయన మొత్తం రూ. 48,500/– కోల్పోయారు. ఇటువంటి మోసపూరిత వలలో ఎవరూ చిక్కుకోకుండా ఉండేందుకు, గుర్తు తెలియని వ్యక్తుల నుండి వచ్చే ఆన్‌లైన్ పార్ట్‌టైమ్ జాబ్ ఆఫర్లను అస్సలు నమ్మవద్దని పోలీస్ శాఖ సూచిస్తోంది. అలాగే, బ్యాంక్ వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ లేదా ఇతర వ్యక్తిగత సమాచారాన్ని ఫోన్‌లోగానీ, మెసేజ్‌ల ద్వారా గానీ ఎవరికీ తెలియజేయకూడదని, అనుమానాస్పద లింక్‌లు లేదా అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే వీడియో కాల్స్‌కు స్పందించడం పోవడం ద్వారా సైబర్ నేరగాళ్లకు అవకాశమివ్వకుండా జాగ్రత్త పడాలని, ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైనట్లయితే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా, వెంటనే జాతీయ టోల్– ఫ్రీ నంబర్ 1930కు డయల్ చేసి ఫిర్యాదు నమోదు చెయ్యాలి లేదా పోర్టల్‌లో ఫిర్యాదు చేయవచ్చు. సైబర్ నేరాల నియంత్రణకు, పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తోంది. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి, అప్రమత్తంగా వ్యవహరించాలని మందమర్రి ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# నవంబర్19న గిరిజన బంజారాల రిజర్వేషన్-50 సంవత్సరాల స్వర్ణోత్సవం

**నల్లగొండ అక్షరకలం**

ఢిల్లీలో నవంబర్ 19న జరిగే గిరిజన బంజారాల రిజర్వేషన్– 50 సంవత్సరాల స్వర్ణోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ అన్నారు. శుక్రవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి



క్యాంపు కార్యాలయంలో స్వర్ణోత్సవ పోస్టర్ ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ గారు మాట్లాడుతూ ఢిల్లీలోని అంబేద్కర్ స్టేడియంలో జరిగే ఈ స్వర్ణోత్సవ కార్యక్రమంలో గిరిజనులంతా పాల్గొనాలని పేర్కొన్నారు. గిరిజనుల అభివృద్ధికి మొదటి నుంచి కృషి చేసింది కాంగ్రెస్ పార్టీనేనని తెలిపారు. మాజీ ఎంపీ రవీంద్ర నాయక్ మాట్లాడుతూ గిరిజన బంజారాల రిజర్వేషన్– 50 సంవత్సరాల స్వర్ణోత్సవం సందర్భంగా స్వర్గీయ ఇందిరా గాంధీకి పుష్ప మాల్యార్పణ, సోనియాగాంధీకి పాలాభిషేకం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రధాని ఇందిరా గాంధీ హయంలో డీఎన్టీలో గిరిజన తెగలను ఎస్టిలో చేర్పించడం జరిగిందని పేర్కొన్నారు.పార్లమెంట్లో ఆమెంట్ చేయడం జరిగిందని, దీంతో గిరిజనులకు రిజర్వేషన్లు వర్తించి న్యాయం జరిగిందని పేర్కొన్నారు. గిరిజనుల బంజారాల రిజర్వేషన్ కు 50 సంవత్సరాలు పూర్తి అయినందున ఈ స్వర్ణోత్సవ వేడుకలను ఢిల్లీలో ఘనంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. గిరిజనులంతా స్వర్ణోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో చందంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బధ్యానాయక్, పలువురు గిరిజన సంఘం నేతలు పాల్గొన్నారు.

# మినీ ఇండోర్ స్టేడియం, జూనియర్ కళాశాల కై పేట ఎమ్మెల్యే కి వినతిపత్రం.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24.**

మరికల్ గ్రామానికి ఒక మినీ ఇండోర్ స్టేడియం మరియు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని పేట జిల్లా ఎమ్మెల్యే చిట్టెంపనికా రెడ్డికి శుక్రవారం మరికల్ యువకుమండలి ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మరికల్ మండల తహసీల్దార్ కు స్థలాన్ని పరిశీలించాలని సూచించినట్లు ఆమె



తెలియజేశారు. ఈ విషయమై మరికల్ యువకమండలి తరఫున పేట ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మరికల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూర్య మోహన్ రెడ్డి, యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, యువత మండల్ సభ్యులు, మరికల్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బాయ్ దూజు వేడుకలు

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 24:**

మండలంలోని కాళీ నగర్ (పాకిస్తాన్ క్యాంపు కాలనీ) లో శుక్రవారం సోదర సోదరీమణుల అనురాగానికి ప్రతీకగా భాయ్ దూజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సోదరులకు సోదరీమణులు బెల్ పత్రి ముల్లుతో కళ్ళకు కాటుక పెట్టి, తమలపాకులతో తమ సోదరులు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని సోదరీమణులు ఆశీర్వదిస్తారు. ఉత్తరాదికి చెందిన బెంగాలీ మహిళలు అత్యంత సాంప్రదాయబద్ధంగా ఈ వేడుకలను నిర్వహిస్తారు. ఈ సందర్భంగా కాళీమాత ఆలయ కమిటీ సభ్యురాలు రీనా రాణిదాస్, నిర్వహకులు బోడ ధర్మేందర్ లు మాట్లాడుతూ, సోదర సోదరీమణుల అనురాగానికి ప్రత్యేకగా ఈ వేడుక నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు.




# సమావేశాలకు వచ్చేప్పుడు, కాలక్షేపానికి వచ్చినట్టు వస్తే ఎలా - పేట కలెక్టర్ నిలదీత.

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24:**

సమావేశాలకు వచ్చేటప్పుడు అన్ని వివరాలతో రావాలని, ఏదో కాలక్షేపానికి వచ్చినట్టు వస్తే ఎలా అని కలెక్టర్ అధికారులను నిలదీశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులు, అన్ని లైన్ శాఖలతో కన్వర్జెన్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలోని గ్రామాలను బాల్య వివాహ రహితంగా మార్చాలన్నారు. గతేడాది జిల్లాలోని మద్దూరు, దామరగిద్ద ధన్వాడ, మరికల్, ఊట్కూర్, మక్తల్, మాగనూరు, కృష్ణా మండలాల్లో నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలను ఆయా మండలాల అంగన్ వాడీ సూపర్ వైర్ల ను అడిగి, ప్రస్తుతం ఆయా కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. ఒకరిద్దరు సూపర్ వైజర్లు తమ పరిధిలో నమోదైన కేసుల వివరాలను పూర్తిగా చెప్పక పోవడంపై కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. కొన్ని మండలాలలో ఫిర్యాదు చేసినా కేసులు నమోదు చేయక పోవడం పై ఆయా పోలీసు అధికారులను కలెక్టర్ వివరణ కోరారు. సూపర్ వైజర్లు సరైన సమాచారం ఇవ్వకుండా, సరైన పేర్లు రాయకుండా ఫిర్యాదు చేస్తున్నారని, అన్ని వివరాలతో ఫిర్యాదు చేయాలని సూచిస్తే మళ్ళీ పోలీసు స్టేషన్ కు రావడం లేదని ఒకరిద్దరు పోలీసు అధికారులు కలెక్టర్ కు తెలిపారు. బాల్య వివాహాల నిర్మూలన అందరి



బాధ్యత అని, ఏదో ఒక శాఖ అధికారులు పని చేస్తే సరిపోదని, లైన్ డిఫార్ట్ మెంట్ అధికారులందరూ కలిసి పని చేస్తేనే సాధ్యం అవుతుందని ఆమె సూచించారు. కాగ అంతకు ముందు అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ... గ్రామ, మండల సాయి కమిటీలు తమ తమ పరిధిలో బాల్య వివాహాల నిర్మూలన పై అవగాహన సదస్సులు నిర్వహించాలని తెలిపారు. డిఏస్పీ నల్లపు లింగయ్య మాట్లాడుతూ.. జిల్లాలోని పోలీసు స్టేషన్ ల వారీగా గత 2023 నుంచి 2025 వరకు నమోదైన బాల్య వివాహాల కేసుల వివరాలు, వాటి పురోగతిని క్లుప్తంగా వివరించారు.

# ప్లాస్టిక్ సర్జరీపై స్పందించిన జాన్వీ కపూర్ .. ..

బాలీవుడ్ గ్లామర్ డాల్ జాన్వీ కపూర్ ఎప్పుడూ ఏదో ఒక కారణంతో వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. లెజెండరీ నటి శ్రీదేవి కుమార్తె కావడంతో ఆమె ప్రతి మాట, ప్రతి నిర్ణయం నెటిజన్లలో చర్చనీయాంశమవుతాయి. తాజాగా జాన్వీ చాలా కాలంగా సాగుతున్న "ప్లాస్టిక్ సర్జరీ" వాదనలపై స్పందించి, అందరికీ క్లారిటీ ఇచ్చింది. కాజోల్, ట్వింకిల్ హోస్ట్ చేసిన టాక్ షో "టూ మచ్ విత్ కాజోల్ అండ్ ట్వింకిల్" లో పాల్గొన్న జాన్వీ కపూర్ ఈ విషయంపై ఓపెన్‌గా మాట్లాడింది. "అవును, నేను ప్లాస్టిక్ సర్జరీ చేయించుకున్నాను. కానీ అది తల్లి శ్రీదేవి మార్గదర్శకత్వంలోనే జరిగింది" అని స్పష్టం చేసింది. జాన్వీ మాట్లాడుతూ, నా ప్రతి నిర్ణయం వెనుక అమ్మ సలహా ఉంది. ఆమె అనుభవం వల్లనే నేను తప్పులు చేయకుండా ముందుకు వచ్చాను. యువతులు సోషల్ మీడియాలో చూసినదాన్ని బ్లైండ్‌గా ఫాలో అవ్వకూడదు. ఎవరో చేసినట్టు మనం సర్జరీ చేయించుకోవాలని అనుకోవడం ప్రమాదకరం. అందుకే పారదర్శకత చాలా ముఖ్యం" అని జాన్వీ సూచించింది. జాన్వీ ఈ సందర్భంలో "బఫెలో-ప్లాస్టీ" అనే పదంపై కూడా స్పందించింది. తాను ఏ సర్జరీలు చేయించుకుందో వివరించకపోయినా, ఇకపై దాచిపెట్టేది ఏదీ ఉండదని చెప్పింది. "ఇక నుంచి నేను ఓపెన్ బుక్‌లా ఉంటాను. నేను ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా వాటిని బహిరంగంగానే చెబుతాను" అని స్పష్టంగా తెలిపింది.



# వధువు కల్యాణి ఓరుగంటి..



విక్రాంత్, చాందినీ చౌదరి జంటగా నటిస్తున్న యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'సంతాన ప్రాప్తిరస్తు'. సంజీవ్‌రెడ్డి దర్శకుడు. మధుర శ్రీధర్‌రెడ్డి, నిర్వి హరిప్రసాద్‌రెడ్డి నిర్మాతలు. నిర్మాణం తుదిదశకు చేరుకున్న ఈ చిత్రం నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్నది. గురువారం నటి చాందినీ చౌదరి పుట్టిన రోజు సందర్భంగా ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఓ స్పెషల్ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె పాత్ర పేరు కల్యాణి ఓరుగంటి. పెళ్లికూతురుగా ముస్తాబైన కల్యాణి ఓరుగంటిగా చాందినీ చౌదరిని ఈ పోస్టర్‌లో చూడొచ్చు. వివాహానంతరం కొత్త జంటలు ఎదుర్కొంటున్న ఓ సమస్య నేపథ్యంలో వినోదభరితంగా ఈ సినిమా సాగుతుందని మేకర్స్ చెబుతున్నారు. డాక్టర్ భ్రమరంగా వెన్నెల కిశోర్ కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో తరుణ్ భాస్కర్, అభినవ్ గోమటం, మురళీధర్‌గౌడ్, హర్షవర్ధన్, సత్యకృష్ణ తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: మహిరెడ్డి పండుగుల, సంగీతం: సునీల్ కశ్యప్.

# శక్తిశాలినిగా సైయారా భామ



'సైయారా'తో బాలీవుడ్‌లో అరంగేట్రం చేసి యువప్రేక్షకుల హృదయాల్ని దోచుకుంది నాజూకు అందాల సోయగం అనీత్ పడ్డా. ఈ సినిమాలో ఆమె అందం, అభినయానికి అందరూ ఫిదా అయ్యారు. ప్రస్తుతం ఈ భామకు బాలీవుడ్‌లో భారీ అవకాశాలొస్తున్నాయి. తాజాగా ఈ సొగసరి మాడాక్ ఫిల్మ్స్‌లోని హారర్ కామెడీ యూనివర్స్‌లో భాగం కాబోతున్నది. ఇప్పటికే ఈ ప్రొడక్షన్ హౌస్ స్త్రీ, రూహీ, భేడియా,థామా వంటి హారర్ కామెడీ చిత్రాలతో హిందీ చిత్రసీమలో ప్రత్యేకతను చాటుకుంటున్నది.



# రియలిస్టిక్ విలేజ్ డ్రామా



నాగార్జున పల్లా, ఆద్యారెడ్డి, భావన నీలిపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'రోలుగుంట సూరి'. అనిల్ కుమార్ పల్లా దర్శకత్వంలో తపస్వీ ఆర్ట్ క్రియేషన్స్ పతాకంపై సౌమ్య చాందిని పల్లా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను సీనియర్ నటులు రాజేంద్రప్రసాద్ ఆవిష్కరించారు. గ్రామీణ నేపథ్యంలో తెరకెక్కిస్తున్న రియలిస్టిక్ డ్రామా ఇదని, జీవిత సత్యాలను తెలియజేస్తూ ప్రతీ ఒక్కరిని ఆకట్టుకుంటుందని దర్శకుడు తెలిపారు. గ్రామీణ జీవనశైలి, భావోద్వేగాలను వాస్తవ కోణంలో ఆవిష్కరిస్తున్నామని నిర్మాత సౌమ్య చాందిని తెలిపారు. ఈ చిత్రానికి కథ, సంభాషణలు: మహ్మద్ సాయి, సంగీతం: సుభాష్ ఆనంద్, దర్శకత్వం: అనిల్ కుమార్ పల్లా.

# పుట్టుకతోనే యోధుడు ఫౌజీ

హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ నటిస్తున్న చిత్రానికి 'ఫౌజీ' అనే టైటిల్ ఎప్పటి నుంచో ప్రచారంలో ఉంది. తాజాగా చిత్రబృందం అదే టైటిల్‌ను ఖరారు చేసింది. గురువారం ప్రభాస్ జన్మదినం సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మేకర్స్ ఈ టైటిల్‌ను అధికారికంగా ప్రకటించారు. 1940ల నాటి ఈ కథలో బ్రిటీష్ వారిపై పోరాడిన సైనికుడి పాత్రలో ప్రభాస్ కనిపించనున్నారు., 'పద్మవ్యూహాన్ని ఛేదించిన అర్జునుడు, పాండవుల పక్షాన ఉన్న కర్ణుడు, గురువులేని ఏకలవ్యుడు, పుట్టుకతోనే అతను యోధుడు, మన చరిత్రలో దాగిన అధ్యాయాల్లోని అత్యంత ధైర్యవంతుడైన సైనికుడి కథ ఇది. అతడే 'ఫౌజీ' అంటూ చిత్రబృందం సోషల్‌మీడియాలో ఓ పోస్టర్‌ను పంచుకుంది. ఇమాన్వీ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రాన్ని మైత్రీమూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మిస్తున్నారు.

# సరికొత్త ప్రేమకథగా

రష్మిక మందన్న ప్రధాన పాత్రధారిణిగా రూపొందుతున్న రొమాంటిక్ ప్రేమకథ 'ది గర్ల్ ఫ్రెండ్'. దీక్షిత్ శెట్టి మేల్ లీడ్ పోషిస్తున్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకుడు. నవంబర్ 7న ప్రపంచవ్యాప్తంగా సినిమా విడుదల కానున్నది. ప్రచారంలో భాగంగా ట్రైలర్ రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు. ఈ నెల 25న ఈ సినిమా ట్రైలర్ విడుదల కానున్నది. సరికొత్త ప్రేమకథతో ఈ సినిమా రూపొందుతున్నదని, తెలుగు, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా సినిమాను విడుదల చేస్తున్నామని మేకర్స్ తెలిపారు. ఈ చిత్రానికి కెమెరా: కృష్ణన్ వసంత్, సంగీతం: హేషమ్ అబ్దుల్ వాహబ్, నిర్మాణం: గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్.


# నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

## బాలిక ను చెరిచిన దుష్టబుద్ధుడిని 21ఏళ్ల జైలుశిక్ష

## 10లక్షల నష్టపరిహారం అందించాలని వెల్లడి

**అక్షరకలం నల్గొండ క్రైం**

వావివరుస మరిచి మాయమాటలతో బాలికను చెరిచి గర్భవతిని చేసిన దుష్ట బుద్ధునికి తగిన బుద్ధి చెప్పింది నల్లగొండ పోక్సో కోర్టు. ఎస్సీ, ఎస్టీ నల్లగొండ కోర్టు, రెండవ అదనపు, ఫోక్సో, ఫాస్ట్ కోర్టు జడ్జి ఎన్. రోజార మణి సంచలన తీర్పు వెలువరించారు. శుక్రవారం వెలువడిన కీలక తీర్పు పూర్వాపరాలు ఇలా ఉన్నాయి. తల్లిదండ్రులు చనిపోయారని తల దాచుకోవడానికి పెద్దమ్మ ఇంటికొచ్చిన బాలికను, ఆమె కొడుకు వావివరుసలు మరిచి లైంగికదాడికి పాల్పడి గర్భవతిని చేశాడు. ఈ హృదయవిదారక సంఘటన నాలుగేళ్ల క్రితం 2021 జూన్ లో జరగగా న్యాయస్థానంలో విచారణ కొనసాగుతూ ఎట్టకేలకు శుక్రవారం తుదిదశకు చేరుకుంది. నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ఓ గ్రామానికి చెందిన ఓ బాలిక తల్లిదండ్రులు చనిపోయారు. ఆమె తండ్రి నల్లగొండ మున్సిపాలిటీలో పనిచేస్తూ చనిపోవడంతో, ఆ ఉద్యోగం ఆయన తమ్ముడు నూనె మల్లయ్యకు ఇచ్చి, ఆ బాలికను సాకేలా ఒప్పందం కుదుర్చుకున్నాడు. దాంతో వారు చదువు మాన్పించి, కూలిపనులకు పంపుతున్నారు. దీంతో బాలికి నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బొట్టుగూడలో నివసిస్తూ ఆమె పెద్దమ్మ ఇంటికి వచ్చింది. ఆమె



మున్సిపాలిటీ లో స్వీపర్ గా పనిచేస్తూ తెల్లవారు జామున 4 గంటలకే విధులకు వెళ్ళే క్రమంలో చింతపల్లి నాగేష్, బాలికను వేదిస్తూ లైంగిక దాడికి పాల్పడేవాడు. అదే సమయంలో నార్కెట్ పల్లి మండలం భాజాకుంటలో ఉండే త న మేనత్త ఇంటికి వెళ్లగా, బాలిక గర్భం దాల్చినట్లు వెల్లడింది. తన పిన్నికొడుకు తనపై ఎన్నోసార్లు లైంగి కదాడికి పాల్పడ్డాడని, ఎవరికైన చెబితే ఇంతకు ముందే తాను ఓ వ్యక్తిని హత్యచేశానని, తనను కూడా చంపుతానని బెదిరించాడని మేనత్తకు వివరించింది. దీంతో వెంటనే ఆమె నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. వారు క్రైం నెంబర్ 214/2021, ఎస్సీ నెంబర్ 234/2021, యూ ఎస్/ఎస్ 376(2)(ఎన్), 506 ఐపీ సీ, 5(జే)(2)(1)(ఎన్) ఆర్/ డబ్ల్యూ 6 ఆఫ్ ఫోక్సో చట్టం-2012 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి, కోర్టులో చార్జి షీట్ దాఖలు చేశారు. అప్పటి నుంచి కేసు వాయిదాలపై నడుస్తూ అక్టోబర్ 24 న ఫైనల్ కు వచ్చింది. ప్రస్తుత వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో కోర్టులో సాక్షాదారాలు ప్రవేశపెట్టారు. జడ్జి పూర్వాపరాలను పరిశీలించి, చింతపల్లి నాగేష్ ను దోషిగా నిర్ధారిస్తూ, 21 ఏండ్ల కఠిన కారాగార శిక్ష, రూ. 25వేల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. అదే సమయంలో జరి మానా చెల్లించని పక్షంలో ఏడాది సాధారణ జైలు శిక్ష, రూ.5వేల జరిమానా విధించబడుతుందని ఆదేశించారు. కాగా, బాధిత బాలికకు రూ.30వేలు జరిమానా, ప్రభుత్వం నుంచి రూ.10లక్షల నష్టపరిహారం అందించాలని జడ్జి తీర్పు చెప్పారు. ఇదిలా ఉండగా దోషికి కఠిన శిక్ష పడేలా పీపీ వేముల రంజిత్ కుమార్, దర్యాప్తు అధికారి ఎన్.సురేష్, అప్పటి వన్ టౌన్ సీఐ వి.బాలగోపాల్, ప్రస్తుత డీఎస్పీ కె.శివరామ్ రెడ్డి, సీఐ రాజశేఖర్ రెడ్డి, బరోసా లీగల్ ఆఫీసర్ ఎం. కల్పన, అనుసంధాన అధికారులు పి.నరేందర్, ఎన్.మల్లి కార్జున్లను ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు. కేసును దర్యాప్తు చేసి, సాక్షాదారాలు సేకరించిన పోలీస్ సిబ్బందిని వన్ టౌన్ సీఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా అభినందించి సన్మానించారు.

# దేశ భవిష్యత్తు నిర్మాతలు విద్యార్థులే

## కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24:**

దేశ భవిష్యత్తు నిర్మాతలు నేటి విద్యార్థులే అని, సామాజిక చైతన్యానికి సంఘ సేవలో విద్యార్థి దశ నుంచే భాగస్వాములు చేయడమే ఎన్ఎస్ఎస్ లక్ష్మమని కాకతీయ యూనివర్సిటీ జాతీయ సేవా పథకం కార్యక్రమం కోఆర్డినేటర్ డాక్టర్ ఈసం నారాయణ తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని వివేకవర్ధిని డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం అదిలాబాద్, నిర్మల్, కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రోగ్రాం అధికారుల సమీక్ష సమావేశం




మంచిర్యాల జిల్లా కన్వీనర్ డాక్టర్ చంద్రమోహన్ గౌడ్ ఉదారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఈసం నారాయణ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే తోటి వారికి సహాయపడేలా జాతీయ సేవా పథకం కార్యక్రమం 1969లో కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ఒక మనిషి మరొక మనిషికి సహకరించడం మానవతా లక్ష్యమని అదేవిధంగా మనం పదిమందిలో ఉన్నప్పుడు మన వల్ల పదిమందికి ప్రయోజనం ఉండేలా ప్రవర్తించడమే సామాజిక లక్ష్యమని తెలిపారు. పరస్పరం సహకారం పరోపకారం మంచిగా ప్రవర్తించడమే సంఘ సేవ అని వివరించారు. జాతీయ సేవా పథకం కార్యక్రమంలో విద్యార్థులు తమ కళాశాల పరిధిలోని పలు గ్రామాలను దత్తత తీసుకొని స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించేలా ప్రోగ్రాం అధికారులు చొరవ చూపాలన్నారు. ప్రతి ఒక్కరు మై భారత్ పోర్టల్ లో వాలంటీర్స్ డేటా పొందుపరచాలని , ఎన్ఎస్ఎస్ శిబిరాలలో గ్రామాల్లో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత, పరిశుభ్రత, ఆరోగ్య సూత్రాల పై ప్రజలకు వివరించాలని సూచించారు. స్వచ్ఛతతో పాటు మొక్కల పెంపకం పై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసేలా విద్యార్థులతో ప్రోగ్రాం అధికారులు కార్యక్రము రూపొందించాలన్నారు. సంపూర్ణ అక్షరాస్యత వయోజన విద్య జనాభా నియంత్రణ, అంటు వ్యాధులు, మూఢనమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా ఎన్ఎస్ఎస్ వాలంటీర్త కృషి చేయాలని తెలిపారు. కోవిడ్ సమయంలో వాలంటీర్స్ అందించిన సేవలను కొనియాడారు. ప్రతి ప్రోగ్రాము అధికారి సైతం శిక్షణ పూర్తిచేసుకొని, ప్రభుత్వం అందించే అవార్డులు పొందాలని తెలిపారు. జిల్లా కన్వీనర్ ఉదారి చంద్రమోహన్ గౌడ్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి గ్రామీణ స్థాయి వాలంటీర్స్ నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరం, తదితర శిబిరాలకు సన్నద్ధ%శీ% అయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ తిరుపతి, నిర్మల్ జిల్లా కన్వీనర్ అర్చన , ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సత్యనారాయణ , ప్రోగ్రాము అధికారులు చంద్రశేఖర్ , మోహన్, శ్రీనివాస్, యూనివర్సిటీ సూపరింటెండెంట్ సతీష్ లు పాల్గొన్నారు.

# ఆకతాయిల ఆట కట్టించిన షీ టీం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24:**

జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలకు పాల్పడుతున్న ఆకతాయిల ఆటలను జిల్లా షీ టీం సిబ్బంది అరికట్టారు. ఈ సందర్భంగా జిల్లా షీ టీం ఎస్ఐ హైమ మాట్లాడుతూ, జిల్లా షీ టీం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన డెకాయ్ ఆపరేషన్ లో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో రాముని చెరువు పార్క్ వద్ద వెకిలి చేష్టలకు పాల్పడుతున్న నలుగురు ఆకతాయిలను రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని, అనంతరం వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, ఇలాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా విద్యార్థినీలు ఆకతాయిల వేధింపులకు గురైతే డయల్ 100, రామగుండం షీ టీం నెంబర్ 6303923700 లకు ఫోన్ చేసి, వాట్సప్ లోనైన సమాచారం అందించాల్సిందిగా సూచించారు. మహిళలు, బాలికలు, విద్యార్థినీల భద్రతే షీ టీం లక్ష్యంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం సభ్యులు శ్రవణ్, జ్యోతి, శ్రీలత, దివ్య లు పాల్గొన్నారు.



# రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

## అడిషనల్ డీసీపీ లా అర్డర్

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అడిషనల్ డీసీపీ లా %ు%అర్డర్ ప్రసాద్ రావు అన్నారు.పోలీస్ అమరవీరుల వారోత్సవాల (ఫ్లాగ్ డే) పురస్కరించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు సీటి ఆర్మూడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. అడిషనల్ డీసీపీ లా %ు%అర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, అడిషనల్ డీసీపీ (ఏఆర్) కుమారస్వామి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా అడిషనల్ డీసీపీ లా %ు%అర్డర్ మాట్లాడుతూ.. ప్రజల కోసం ప్రాణాలిచ్చి..విధినిర్వహణలో ఆదర్శంగా నిలిచిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ..అక్టోబర్ 21 నుండి అక్టోబర్ 31 వరకు పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని అన్నారు. అందులో భాగంగా అన్నిటికంటే గొప్పదానమైన రక్తదానం ద్వారా ప్రాణాలు కాపాడాలని ఉద్దేశంతో





తలసేమియా చిన్నారి బాధితులకు సంకల్ప స్వచ్ఛంద సంస్థ ద్వారా రక్తాన్ని అందించాలని శిభిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రధనంగా సకాలంలో రక్తం అందించలేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని గుర్తు చేశారు. భారీ ఎత్తున యువత, పోలీసు బలగాలు, ఆటో డ్రైవర్లు, సామాన్య ప్రజలందరిని తరలివచ్చి150 మంది రక్తదానం చేయడం అభినందనీయమన్నారు.రక్తదానం చేసిన యువతకు ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. 32 సార్లు రక్తదానం చేసిన ఎస్సై వేముల సుధాకర్ రెడ్డి ని అధికారులు అభినందించారు.కార్యక్రమంలో ఏసీపీలు రమణమూర్తి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, సిఐలు బాలకృష్ణ, భానుప్రకాశ్, మోహన్ బాబు, సత్యనారాయణ, ఉస్మాన్ షరీఫ్, రాజిరెడ్డి,ఆర్ ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్ ,సాంబశివరావు, డాక్టర్ పాల్గొన్నారు.

# తెలంగాణ మోడల్ మార్కెట్‌గా ఖమ్మం మిర్చి మార్కెట్

- 155 కోట్లతో ఆధునిక వసతులతో మార్కెట్ నిర్మాణం
- 1937 లో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ప్రారంభం
- 1967 లో ప్రత్యేక మిర్చి మార్కెట్ ఏర్పాటు
- 2017 లో పోటెత్తిన మిర్చి బస్తాలతో స్థలం లేక మార్కెట్ ధ్వంసం చేసిన రైతులు
- ప్రస్తుతం 80 వేల మిర్చి బస్తాల సామర్థ్యం నుంచి 2 లక్షల బస్తాల సామర్థ్యం తో నిర్మాణం
- చక్కటి వసతులతో రైతు విశ్రాంతి భవనం
- మోడల్ మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల
- మార్కెట్ రంగంలో ఐకాన్ గా నిలవనున్న ఖమ్మం మిర్చి మార్కెట్

## నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం పట్ల సీఎం రేవంత్ మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం మిర్చి నూతన మార్కెట్ వ్యవసాయ మార్కెట్ ల చరిత్రలో యావత్ తెలంగాణ కే మోడల్ మార్కెట్ గా మారబోతోంది.155 కోట్లతో ఆధునిక వసతులతో మిర్చి మార్కెట్ నిర్మాణం కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టుదలతో ఈ ఏడాది ఫిబ్రవరి 26 న పనులు ప్రారంభించారు.నిర్మాణ రంగంలో ప్రతిష్టాత్మకమైన ఏజిలిటీ అండ్ భూమి ఇన్ ఫ్రా కంపెనీ వారు నిర్మాణం చేస్తున్నారు.



వరంగా మారింది.ఖమ్మం లో నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం చేపట్టాలని యావత్ తెలంగాణ మార్కెట్ లకు మోడల్ గా ఉండేలా మంత్రి తుమ్మల స్వయంగా రూపకల్పన చేశారు.ఇంజనీరింగ్ నిపుణులతో చర్చించి రైతు సంఘాలు ట్రేడర్లతో చర్చించి మోడల్ మార్కెట్ ప్లాన్ రూపకల్పన చేసారు.

### రైతులు ఆత్మ గౌరవంతో పంటలు అమ్ముకునేలా మార్కెట్ నిర్మాణం....

ఆరుగాలం రెక్కల కష్టం చేసే రైతులు విత్తు నాటిన నుంచి మొక్క ను కన్నబిడ్డలా సాకి పైరు కు చీడ పీడలు లేకుండా రైతులు తమ కలల పంట సాగు చేస్తే, తీరా చేతికందే నాటికి అకాల వర్షాలు రైతన్న కష్టం నీటి పాలు చేసే దుస్థితి .చేతికందిన మిర్చి మార్కెట్ లో అమ్మడానికి వస్తే మిర్చి బస్తాలు పెట్టే సౌకర్యం లేక రైతులు కాలకృత్యాలు తీర్చుకోవాలని చూస్తే సరైన వసతులు లేక, ఎండలో వానలో తమ రెక్కల కష్టం అమ్ముకోవడం పురిటి నొప్పులుగా మారాయి. అదంతా గతం ఇక మీదట రైతులు తమ మిర్చి పంట అమ్ముకోవడం కోసం వస్తే వారి మిర్చి బస్తాలు దింపడానికి సరైన వసతులు ,వారు తమ కష్టాలు మర్చిపోయేలా చక్కని విశ్రాంతి భవనం నిర్మాణం.మూడు టాయిలెట్ బ్లాక్స్ 4 ఆర్వో వాటర్ ప్లాంట్స్ నిర్మాణం చేస్తున్నారు.రైతులుటిఫిన్స్ భోజనాలు చేసేలా హైజీనిక్ గా ప్లాన్ చేశారు.రైతులు ఖమ్మం మిర్చి మార్కెట్ కు వచ్చి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంతోషంగా తమ పంట అమ్ముకుని రైతులు ఆత్మ గౌరవంతో ఉండేలా మంత్రి తుమ్మల ఎంతో పట్టుదలతో నూతన మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసారు.ప్రస్తుతం ఉన్న 80 వేల బస్తాలు సామర్థ్యం ఉంటే రెండు లక్షల బస్తాలు సామర్థ్యం తో నూతన మార్కెట్ నిర్మాణం చేస్తున్నారు.నూతన మిర్చి మార్కెట్ లో ఆధునిక సౌకర్యాలు ఇలాఖమ్మం నూతన మిర్చి మార్కెట్ లో సౌకర్యాలు చూస్తే 15 ఎకరాల స్థలంలోట్రాన్సాక్షన్ షెడ్లు 6 నిర్మాణం చేస్తున్నారు.ప్రీ ఇంజినీరింగ్ బిల్డింగ్ టెక్నాలజీ తో నిర్మాణం చేస్తున్నారు.రెండు అంతస్తుల తో నిర్మాణం చేసే మెజనైన్ ఫ్లోర్ ప్రత్యేకత చూస్తే గ్రౌండ్ ఫ్లోర్ లో మిర్చి విక్రయాలు ఫస్ట్ ఫ్లోర్ లో రైతు విశ్రాంతి భవనం దడవాయి మీటింగ్ హాల్ట్రేడర్స్ అండ్ కమీషన్ ఏజెంట్స్ మీటింగ్ హాల్స్ ఏర్పాటుకు నిర్మాణ ప్లాన్ చేశారు.అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ మూడు అంతస్తులతో నిర్మాణం చేస్తున్నారు.ఒక్కో షెడ్ 121 మీటర్లు పొడవు 27 మీటర్ల వెడల్పు తో నిర్మాణం చేస్తున్నారు.....రానున్న రోజుల్లో షెడ్స్ పై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు కు మంత్రి తుమ్మల రూపకల్పన చేసారు.

### నూతన మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల

ఉమ్మడి రాష్ట్రంలో మిర్చి పంట అనగానే గుర్తొచేది గుంటూరు తర్వాత ఖమ్మం మార్కెట్. ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చరిత్ర చూస్తే 1937 లో ప్రారంభం అయింది.అన్ని రకాల పంటల ఉత్పత్తులు క్రయ విక్రయాలు సాగేవి.కాల క్రమంలో 1967 లో మిర్చి మార్కెట్ ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా మిర్చి సాగు పెరిగి మార్కెట్ కు బస్తాలు పోటెత్తేవి2017 మార్కెట్ సామర్థ్యం 80 వేల బస్తాలు ఉంటే లక్ష కు పైగా మిర్చి బస్తాలు అమ్మకానికి రాగా మార్కెట్ లో గందరగోళం నెలకొంది. పోటెత్తిన మిర్చితో కొనుగోళ్లు సకాలంలో జరగక రైతులు కోపోద్రిక్తులు గా మారి మార్కెట్ ధ్వంసం చేశారు.ఖమ్మం మిర్చి మార్కెట్ లో రైతుల అవస్థలకు శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఆదర్శ రైతైన తుమ్మల గారే వ్యవసాయ శాఖ మంత్రిగా గౌరవ రేవంత్ రెడ్డి గారి క్యాబినెట్ లో ఉండటం రైతులకు

### సీఎం రేవంత్ రెడ్డి మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం

ఖమ్మం లో నూతన మిర్చి మార్కెట్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి మిర్చి మార్కెట్ కు రూపకల్పన చేసిన మంత్రి తుమ్మల పై రైతాంగం హర్షం వ్యక్తం చేస్తున్నారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆత్మ గౌరవంతో పంటలు అమ్ముకునేలా మార్కెట్ నిర్మాణం చేస్తున్న సీఎం రేవంత్ మంత్రి తుమ్మల చరిత్రలో నిలుస్తారని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# వార్డులలో పారిశుద్ధ్య పనులు



**చెన్నూర్ అక్టోబర్ 24 అక్షర కలం ప్రతినిధి:-**

పట్టణం లో 11వ, వార్డు18వ, వార్డు లో తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆదేశాల మేరకు శుక్రవారం చెన్నూర్ లోని రెండు వార్డు లను చెన్న సూర్యనాయణ చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ కమిషనర్ రెండు వార్డులను పరిశీలించి డ్రైనేజ్, రోడ్ల పైన పేరుకుపోయిన చెత్త, పిచ్చి మొక్కలను, చెట్లను పారిశుధ్య సిబ్బందితో తొలగించడం జరిగింది.

# శివాలయం వద్ద స్నానానికై వెళ్లి గల్లంతైన రామలింగేశ్వరరావు...

ఆత్మకూరి రామలింగేశ్వర రావు, వ// 47 సం// లు, %=/శీ% పైలాన్ కాలనీ, నాగార్జున సాగర్ అనే వ్యక్తి నిన్న అనగా తేదీ: 23-10-2025 న ఉదయం 09:00 గం// ల సమయంలో శివాలయంకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి తిరిగి ఇంటికి రాలేదు. తరువాత అట్టి వ్యక్తి కుటుంబ సభ్యులు శివాలయం దగ్గరికి వెళ్లి పరిశీలించగా



రామలింగేశ్వర రావు కు సంబంధించిన ద్విచక్ర వాహనం మరియు చెప్పులను శివాలయం దగ్గర వదిలేసి ఎక్కడికో వెళ్ళిపోయాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు వారి బంధుమిత్రుల వద్ద అతని ఆచూకీ కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో రామలింగేశ్వర రావు భార్య అయిన లక్ష్మీ స్థానిక విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని , నమోదు చేసి విచారిస్తున్నట్టుగా స్థానిక %ూ× +. వీఓ్ఘుఋుఖ్ప్త% తెలియజేశారు. అదే విధంగా అట్టి వ్యక్తిని ఎవరైనా చూస్తే వెంటనే స్థానిక %ూ×%, మొబైల్ నం:- 8712670197 కు సమాచారం ఇవ్వవలసిందిగా కోరారు.

# వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

## టోల్ గేట్ అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్

**అక్షర కలం, మందమర్రి అక్టోబర్ 24:**

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి, వాహనాలు నడపాలని పట్టణంలోని కేకే ఓసిపి జాతీయ రహదారిపై గల టోల్ ప్లాజా అసిస్టెంట్ మేనేజర్ శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం టోల్ ప్లాజా ఆవరణలో వాహనదారులకు హెల్మెట్ వాడకం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ, రహదారి ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్ల అత్యధికంగా ప్రాణనష్టం సంభవిస్తుందని



ఆందోళన వ్యక్తం చేశారు. వాహనదారులు రహదారి నిబంధనలు పాటిస్తూ, తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. హెల్మెట్ ధరించడం వల్ల దురదృష్టవశాత్తు ప్రమాదాలు జరిగితే తలకు ఎలాంటి గాయాలు కాకుండా, స్వల్ప గాయాలతో బయటపడవచ్చునని వివరించారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి ఛాలెంజర్ కప్‌లో మెరిసిన మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు

**- బహుమతులు ప్రధానం చేసిన భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా.కే రాజ్ కుమార్ రెడ్డి.**



అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి,అక్టోబర్: 24 .

భీష్మ రాజ్ ఫౌండేషన్ కార్యాలయం, కాశీనాథేశ్వర కాలనీ శాసన్‌పల్లి రోడ్‌లో జాతీయ స్థాయి “22వ ఛాలెంజర్ కప్%-%2025” కరాటే పోటీ విజేతలకు బహుమతి ప్రదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రముఖ సామాజిక కార్యకర్త, భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ డా. కే. రాజ్ కుమార్ రెడ్డి విజేత విద్యార్థులకు మెడల్స్ బహుకరించి అభినందించారు. మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ పోటీల్లో స్రవంతి, బృంధా, మహేశ్వరి, అభిరామ్ బంగారు పతకాలు గెలుచుకోగా, బవేష్ రజత పతకం, కార్తీక్ కాంస్య పతకం సాధించి తమ కోచ్‌లకు, తల్లిదండ్రులకు గర్వకారణమయ్యారు. ఈ విజయానికి మార్గదర్శకులుగా కేశవ్ మాస్టర్ (కరాటే అకాడమీ), అశోక్ మాస్టర్ (నారాయణపేట) కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా డా. రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, “క్రీడలు పిల్లల వ్యక్తిత్వ వికాసానికి పునాది వేస్తాయి. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రోత్సహించడం ఫౌండేషన్ గర్వకారణం” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, అశోక్, మహేష్ వంటి సీనియర్ బ్లాక్ బెల్ట్ మాస్టర్లు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.

# కృషి కి సరైన గుర్తింపు .. టీఎస్ యుటిఎఫ్



అక్షర కలం/భద్రాచలం

ఈరోజు టీఎస్ యుటిఎఫ్ భద్రాచలం మండల కమిటీ తరపున డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంచాలకులు నికోలస్ మరియు సంయుక్త సంచాలకులు వెంకట నరసమ్మ చేత ఉత్తమ విద్యాధికారి గా సన్మానం ,ప్రశంసా పత్రాన్ని పొందిన భద్రాచలం మండల విద్యాధికారి తోటమల్ల రమ ని అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మండల విద్యాశాఖ అధికారి మరియు జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాల, భద్రాచలం ప్రధానోపాధ్యాయురాలు రమ మేడం సేవలను గుర్తించిన రాష్ట్ర విద్యాశాఖ, పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో అనేక ప్రత్యేక కార్యక్రమాల్ని ఏర్పాటు చేస్తూ, వారికి కావలసిన కనీసం మౌలిక సదుపాయాలను పట్టణ ప్రముఖుల సహాయంతో సమకూరుస్తూ పాఠశాల విద్యాభివృద్ధికి మరియు సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తూ జిల్లాలోనే భద్రాచలం మండలాన్ని విద్యాభివృద్ధిలో ముందు ఉంచడానికి మండల విద్యాశాఖ అధికారిగా కృషిచేస్తూ మంచి పరిపాలనాదక్షురాలు గా అందరి ఉన్నతాధికారుల మన్ననలు పొందుతున్న మేడం కృషి కి సరైన గుర్తింపు లభించిందని అభిప్రాయం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కొమరం శ్రీనివాస్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు రాజ శ్రీనివాస్, కోశాధికారి ఎస్ ఆశాలత, మండల కార్యదర్శి పి ఎస్ వి ప్రసాద్, కే సైదులు, సంఘ సభ్యులు సువర్చల , మమత,ఎం.రజిని, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల పొట్టకొడుతున్న హెచ్ఎ ముసలి సతీష్

అక్షర కలం/భద్రాచలం



ఈరోజు చర్ల మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను పి వై ఎల్ ప్రగతిశీల యువజన సంగం యువకులు సందర్శించడం జరిగింది ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా ఉపాధ్యక్షులు ముసలి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం మెనూ ప్రకారం ఇంప్లిమెంట్ చెయ్యడం లేదని పాఠశాలలు ప్రారంభం అయ్యి దాదాపు ఐదు నెలలు అవుతుంది మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా రోజు నీళ్ల చారుతో భోజనం పెడుతున్నారనీ శుక్రవారం రోజు గుడ్డు పెట్టాలి కానీ ఐదు నెలల నుండి ఎరోజు కూడా గుడ్డు పెట్టలేదనీ వారు అన్నారు ఇది యం ఇ ఓ కు తెలిసిన పట్టించుకునే పరిస్థితి లేదు డి ఇ ఓ స్పందించి తగు చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేస్తున్నాం విద్యార్థులకు దాదాపు రెండు సంవత్సరాల నుండి త్రాగడానికి మంచినీళ్ల సదుపాయం లేక విద్యారలు తీవ్ర అవస్థలుపడుతున్నారు పాఠశాలలో పనిచేస్తున్న వర్కర్లు పాఠశాల యాజమాన్యం మాట వినకపోతే పాఠశాల యాజమాన్యం భోజనం విద్యార్థులకు వడ్డీస్తున్నారు కావున తక్షణమే సమస్యలు పరిష్కారం చెయ్యాలని పి వై ఎల్ గా డిమాండ్ చేస్తున్నాము లేని యడల విద్యార్థులను ఐక్యం చేసుకొని ఉద్యమాలు కొనసాగిస్తాం అని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యువకులు నాయకులు కొట్టె నవీన్ రెడ్డి,పెద్దిరెడ్డి, సంతోష్,వినోద్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి కలిసి నవంబర్ 26వతేదీన జరిగే తన కుమార్తె పెళ్లికి రావలసిందిగా కోరుతూ ఆహ్వానపత్రికను అందజేశారు.బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి-ఉమారెడ్డి దంపతుల ఏకైక కూతురు శ్రీభార్గవిరెడ్డి పెళ్లి నల్లగొండ వాస్తవ్యులు ముదిరెడ్డి వెంకటరెడ్డి-శ్రీలక్ష్మీ దంపతుల ఏకైక కుమారుడు హృదయ్ కుమార్ రెడ్డితో హన్మకొండ రాంపూర్ రెడ్డి కన్వెన్షన్ హాలులో వచ్చే నెల 26వతేదీ ఉదయం 10:46 గంటలకు జరుగుతుంది.ఈ సందర్భంగా భరత్ కుమార్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి,వేం రామచంద్రారెడ్డిలు ఎంపీ రవిచంద్రను శుక్రవారం కలిసి పెళ్లి పత్రికను అందజేసి సాదరంగా ఆహ్వానించారు.



# పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి లక్ష్యం






## శాసనసభ్యులు డా.తెల్లం వెంకటరావు

అక్షరకలం/భద్రాచలం

ప్రపంచ పోలియో నిర్మూలన దినోత్సవం సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ భద్రాచలం మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు నిర్వహించిన భారీ ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించిన డా.తెల్లం వెంకటరావు, ర్యాలీలో పాల్గొన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థిని విద్యార్థినిలు మరియు రోటరీ క్లబ్ సభ్యుల ను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పోలియో నిర్మూలన ప్రతి ఒక్కరి లక్ష్యం కావాలనీ, ప్రపంచ రోటరీ సంస్థ ప్రపంచంలో పోలియోని నిర్మూలించడానికి ఎంతో కృషి చేస్తుందనీ, ప్రపంచం మొత్తానికి పోలియో వ్యాక్సిన్ ప్రపంచ రోటరీ సంస్థ సరఫరా చేస్తుందనీ, ప్రభుత్వాలు రోటరీ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకు వెళ్తూ ప్రభుత్వ వైద్య ఉద్యోగులు ప్రతి ఇంటిలో సంవత్సరానికి రెండుసార్లు పోలియో చుక్కల మందులు వేసి భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా చేశారని, భవిష్యత్తులో పోలియో రాకుండా నివారించేందుకు ఈ అవగాహన ర్యాలీలను దేశవ్యాప్తంగా రోటరీ సంస్థ నిర్వహిస్తుందని కాబట్టి భద్రాచలంలో కూడా పోలియో చుక్కలు ప్రతి ఒక్కరికి అదే విధంగా చూడాల్సిన బాధ్యత వైద్య ఆరోగ్య సిబ్బందిపై ఉందని, ప్రచారం చేయాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలపై ఉందని డా.తెల్లం వెంకటరావు ఉద్ఘాటించారు ర్యాలీలో పాల్గొన్న సమూహాన్ని ఉద్దేశించి ప్రస్తుత భద్రాచలం రివర్ సైడ్ రోటరీ క్లబ్ అధ్యక్షులు మరియు రెండు తెలుగు రాష్ట్రాల రోటరీ ఇంటర్నేషనల్ మాజీ గవర్నర్ డా.బూసిరెడ్డి శంకర్ రెడ్డి ప్రసంగిస్తూ, పోలియో చుక్కలు వేయించడంపై ప్రజల్లో అవగాహన తేవాల్సిన బాధ్యత ముఖ్యంగా యువతకు ఉందని, భవిష్యత్తులో ఒక్క పోలియో కేసు కూడా రాకుండా నివారించాలని, తద్వారా పోలియోని ఈ ప్రపంచం నుండి నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థుల సమూహాన్ని ఉద్దేశించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే జాన్ మిల్టన్ ప్రసంగిస్తూ, సేవా కార్యక్రమాల్లో తామెప్పుడూ ముందుంటామని తమ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు విద్యార్థులు చాలా కార్యక్రమాల్లో పాల్గొంటూ ఉంటారని భవిష్యత్తులో రోటరీతో కలిసి సమాజ సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటామని పేర్కొన్నారు. సుమారు ఐదు వందల మంది పాల్గొన్న ఈ అవగాహన ర్యాలీ నందు రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు డాక్టర్ రమేష్ బాబు రోటరీ క్లబ్ ఉపాధ్యక్షులు ధనకొండ రాఘవయ్య, గంజి సంపత్, కళాశాల ప్రణాళిక మరియు అభివృద్ధి కమిటీ సభ్యులు కొడాలి శ్రీనివాసు, బుడగం శ్రీనివాసరావు, తుమ్మలపల్లి ధనేశ్వరరావు, ప్రముఖ క్రీడాకారుడు దాట్ల శ్రీనివాసరాజు,లతోపాటు యన్ ఎస్ ఎస్.పి ఒ.డాక్టర్. యం.కిరణ్ కుమార్, అకాడమిక్ కోర్డినేటర్ శ్రీమతి హిమజ, కంట్రోలర్ అఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్. ఎ.శ్రీను, అధ్యాపకులు డాక్టర్.నాగసమీరా, డాక్టర్.వి.ంాఘసుమ రోటరీ క్లబ్ ఆఫ్ రివర్ సైడ్ క్లబ్ సభ్యులు అనేకమంది స్వచ్ఛంద సంస్థల నాయకులు సంఘ సేవకులు తదితరులు పాల్గొన్నారు

# తీగల వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి...

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణం సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలి**

**రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించే ప్రత్యామ్నాయ భూముల లేఔట్ అభివృద్ధిపై అవగాహన కల్పించాలి**

**మున్నేరు కేబుల్ బ్రిడ్జ్, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పరిశీలించి, భూ నిర్వాసితులకు కేటాయించే వెంచర్ అభివృద్ధి పనులపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:





ఖమ్మం మున్నేరు నదిపై చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, ప్రాజెక్టులకు అవసరమైన భూ సేకరణ పూర్తి చేయడం పట్ల అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శుక్రవారం నగరంలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, కాల్వొడ్డు తీగల వంతెన పనులు, మున్నేరు భూనిర్వాసితుల కోసం ఏర్పాటు చేస్తున్న లేఔట్ వెంచర్ పురోగతి పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం రిటైనింగ్ వాల్ భూనిర్వాసితులకు ఇచ్చే ప్రత్యామ్నాయ భూమి లేఔట్ అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నిపుణుల కమిటీ చేసిన డిజైన్ ల ప్రకారం మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కాగా జరగాలని, సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద సేకరించిన భూములను అభివృద్ధి చేసి మున్నేరు నది రిటైనింగ్ వాల్ భూ నిర్వాసితులకు అందించేలా రైతులతో చర్చలు జరపాలని తెలిపారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి స్థాయిలో నిర్మించాలని, రెండు వైపుల నుంచి ప్రణాళికాబద్ధంగా పని జరగాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలని, ఏజెన్సీ అదనపు బృందాలు ఏర్పాటు చేసి పనులు చేయాలని అన్నారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ నిమిత్తం రైతులకు, నిర్వాసితులకు అందించే 125 ఎకరాల ప్రత్యామ్నాయ భూముల లేఔట్ వెంచర్ అభివృద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేయాలని, వెంచర్ కు 100 మీటర్ల ప్రధాన రహదారి, 40 మీటర్ల చొప్పున అంతర్గత రహదారి, నగరంకు సులుభతరం చేసే విధంగా అదనంగా ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, ప్రత్యేకంగా కల్పించే వసతులతో ఒక ప్రత్యేక వెంచర్ తో భూమి విలువ పెరిగి చుట్టు ప్రక్కల విస్తృతంగా అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ప్రజలకు అందించే భూములలో లేఔట్ అభివృద్ధి అంతర్గత రోడ్లు, కనెక్టివిటీ అంశాలు ప్రజలకు పూర్తి స్థాయిలో వివరించాలని అన్నారు. ఖమ్మం నగరంలో మున్నేరుపై నిర్మించే కేబుల్ బ్రిడ్జి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, నిర్ణీత గడువు లోపు ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చే విధంగా నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. తీగల వంతెన నిర్మాణం వల్ల ఎవరు కూడా నష్ట పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్%ఆ%బీ ఎస్ఇ యాకుబ్, ఇఇ పవార్, ఆర్డీఓ నరసింహారావు, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహసీల్దార్లు సైదులు, రాంప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పంటల అధ్యయనానికే క్షేత్రస్థాయిలో అధ్యయనం

**నేషనల్ స్టాటస్టిక్ తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అజిత్ కుమార్**

అక్షరకలం నల్గొండ

2025 – 26 సంవత్సరానికి గాను వర్షాకాలం పంటకు సంబంధించి పంటల విస్తీర్ణం, పంటల రకాలు, నీటి వసతి, తదితర అంశాలను అధ్యయనం చేసే నిమిత్తం జాతీయ గణాంక విభాగం ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నట్లు జాతీయ గణాంక కార్యాలయం ( నేషనల్ స్టాటస్టిక్ ఆఫీస్) తెలంగాణ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎన్. అజిత్ కుమార్ తెలిపారు.



ఈ మేరకు శుక్రవారం అయన నల్గొండ జిల్లా, అన్నేపర్తి గ్రామంలో సుమారు 20 సర్వే నంబర్లలో పంటపొలాలను పరిశీలించారు. ముఖ్యంగా 20 సర్వే నంబర్లలో నాలుగు విభాగాలకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా వివిధ రకాల పంటలు, నీటి వసతి, విత్తన రకం, తదితర అంశాలను రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రతి సంవత్సరం ఆయా సీజన్లో జాతీయ గణాంక విభాగం ద్వారా ఇలాంటి అధ్యయనం చేయటం జరుగుతుందని ఆయన వెల్లడించారు. నల్గొండ తహసిల్దార్ కే. పరుశురాం, ఎంపీఎస్ఓ శేఖర్ రెడ్డి, గ్రామ పాలనాధికారి తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప స్వామి ఆశీర్వాదం అందరిపై ఉండాలి..... మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి.

అక్షర కలం నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో కార్తీక మాసం పురస్కరించుకొని శుక్రవారం నాడు ఆంజనేయ స్వాములకు ,అయ్యప్ప స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ,హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి అయ్యప్ప స్వామి కు పూజలు నిర్వహించి ,ఆశీర్వాదం తీసుకొని చిన్ని గురు స్వామి ఆధ్వర్యంలో స్వాములకు అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పగడాల నాగరాజు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగారెడ్డి , రాజగోపాల్ రెడ్డి ,మాయకోటి శంకర్, అంజి రెడ్డి ,జనార్ధన్ , యోహన్ అయ్యప్ప స్వాములు ఆంజనేయ స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్తదాన కార్యక్రమం

రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ఆన్‌లైన్ వ్యాసరచన పోటీలు



నల్లగొండ అక్షరకలం



పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ జిల్లా వ్యాప్తంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో రక్త దానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ రక్త దాన కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి గారు ప్రారంభించి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పోలీసులతో పాటు యువకులు ఎక్కువ అధిక సంఖ్యలో పాల్గొని దాదాపు 150 యూనిట్లు రక్తదానం చేయడం జరిగిందని ఎస్పీ గారు తెలిపారు. ఈ యువత ఎక్కువగా రక్త దానం చేయాలని ఎంతో మంది ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. అలాంటి వారిని ఆదుకొని ప్రాణ దాతలు కావాలి అన్నారు. పోలీసు శాఖ సమాజ భద్రతే కాకుండా సమాజ సేవ చేయుటకు కూడా ముందు ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఫౌండేషన్ తరపునా వచ్చి రక్తదానం చేసిన ప్రతి ఒక్కరిని ఎస్పీ గారు అభినందించారు. అదే విధంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఆన్‌లైన్ వ్యాసరచన పోటీ నిర్వహించబడుతుంది అని అన్నారు. ఈ పోటీల్లో 6వ తరగతి నుండి పీజీ వరకు చదువుతున్న విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. పోటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో నిర్వహించబడతాయి. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ 30వ తేదీ లోపు సమర్పించాలి. ఉత్తమంగా ఎంపికైన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేస్తారు. అలాగే జిల్లా స్థాయిలో 1వ, 2వ, 3వ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయని ఎస్పీ గారు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయిలో బహుమతులు సాధించాలని ఎస్పీ గారు సూచించారు.

**వ్యాసరచన అంశం**

( డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు )

# పార్కిన్సన్ వ్యాధిపై అవగాహన అవసరం

**ఇది మెదడుకు సంబందించిన ఒక ప్రగతి శీల వ్యాది**

**ఆల్జీమర్స్ తర్వాత ఇదే అత్యంత నరాల వ్యాధి**

**విలేకరుల సమావేశంలో యశోద న్యూరో సర్జన్ డాక్టర్ అలుగోలు రాజేష్**

అక్షరకలం నల్గొండ




పార్కిన్స్ వ్యాది (డీప్ – బ్రెయిన్ స్టిమ్యులేషన్) అనేది మెదడుకు సంబందించిన ప్రగతి శీల వ్యాది అని హైద్రాబాద్ హైటెక్ సిటి యశోద హాస్పిటల్ న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ అలుగోలు రాజేష్ అన్నారు. ఆయన శుక్రవారం జిల్లా కేంద్రంలోని మనోరమ హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ వ్యాది ఎక్కువగా 40 ఏండ్లు పైబడిన వాల్ల కు సోకుతుందని, ఈ వ్యాది సోకితే ఎక్కువగా వణుకుడు సంబవించి ఎలాంటి పని కూడ చేయలేరన్నారు. దీన్ని గుర్తించి ముందస్తుగానే చికిత్స చేపిస్తే మనిషి ఎక్కువ సంవత్సరాలు బతికే అవకాశం ఉంటుందని అన్నారు. దీనిపై అవగాహన లేకనే త్వరగా మృత్యువాత పడుతున్నట్లు తెలిపారు. దీనికి సంబందించి మా హాస్పటల్లో ప్రత్యేక విభాగం పనిచేస్తున్నట్లు తెలిపిన ఆయన పదేండ్లల్లో వెయ్యి మందికి ఈ చికిత్స చేసినట్లు వివరించారు. అయితే దీనిపై అవగాహన లేకనే చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నట్లు ఆయన తెలిపారు. మానవ శరీరంలో ఆల్జీమర్స్ తర్వాత అత్యంత ప్రమాద కరమైన నరాల వ్యాధి పార్కిన్సన్ వ్యాదే అన్నారు. కోటి జనాభాలో కనీసం ఏడు వేల మందికి ఈ వ్యాధి సోకుతున్నట్లు తెలిపిన ఆయన ఇటీవల కాలంలో యువకులకు కూడా సోకుతున్నట్లు తెలిపారు. ఇది జన్యు, పరిసర పరస్పర చర్య వల్ల ఏర్పడుతున్న వ్యాదిగా నమ్ముతున్నామన్నారు. ఈ వ్యాధి సోకినవాల్ల శరీరంలో వణుకు లేదంటే శరీరం మందగించటం, కష్టంగా నడవటం, మలబద్ధకం, వాసన కోల్పోవటం వాటితో గుర్తించవచ్చన్నారు. ఇది ప్రాదమిక స్థాయిలో గుర్తిస్తే మందులతో నయం చేయవచ్చని లేదంటే సర్జన్ చేయాల్సి వస్తుందని అన్నారు. ఈ సమావేశంలో చంద్రకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న కటకం రాజు ను ఘనంగా సన్మానించిన జగదాంబ హీరో మోటార్స్ సిబ్బంది

**మందమర్రి/ చెన్నూర్ అక్టోబర్ 24 అక్షర కలం ప్రతినిధి:-**



మందమర్రి పాత బస్టాండ్ ఆంధ్ర బ్యాంక్ నందు కస్టమర్ సర్వీస్ అసోసియేట్ గా విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్తున్న కటకం రాజు ని జగదాంబ హీరో మోటార్స్ మేనేజర్ గుండెబోయిన రాకేష్ యాదవ్, వాసాల సాగర్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, తదితరులు కలిసి శుక్రవారం శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్ర బ్యాంకు కు వచ్చే ప్రతి ఖాతాదారున్ని సొంత కుటుంబ సభ్యునిగా ఆదరించి ఖాతాదారుల సమస్యలను త్వరగా పరిష్కరించిన ఆపద్బాంధవుడయ్యాడని, ఈ బ్యాంకు నుండి బదిలీపై వెళ్లడం ఖాతాదారులందరికీ తీర్చకోలేని లోటని, ఏ బ్రాంచ్ నందు విధులు నిర్వహించిన విధుల్లో అంచలంచలుగా ఎదిగి అత్యున్నత పదవులను అలంకరించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఇండస్ ఇండ్ బ్యాంక్ ఎంఓ శరత్, పెరుగు వెంకటేష్, బిజెపి నాయకులు మార్త కుమారస్వామి మందమర్రి బస్టాండ్ చర్చి ఫాదర్ జూపాక సులోమాన్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్త సర్వేయర్లు.. వచ్చేస్తున్నారు..!

**తీరనున్న కొలతల సమస్య**

**ఇప్పటికే ధ్రువీకరణ పత్రాలు అందుకున్న 174 మంది లైసెన్స్ డ్ సర్వేయర్లు**

**ఇంతకాలం 33 మండలాలకు పని చేస్తున్నది 27 మందే**

**నల్లగొండ జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 1238 దరఖాస్తులు**

**లైసెన్స్ కోసం పరీక్ష రాయనున్న మరో 393 మంది అభ్యర్థులు**

ప్రభుత్వ నిర్ణయం ప్రకారం రిజిస్ట్రేషన్ సమయంలో భూములకు సంబంధించిన పటం ఇవ్వాలంటే నెలల సమయం పట్టే అవకాశ ముంది. దీన్ని పరిష్కరించడానికే ప్రభుత్వం లైసెన్స్ డ్ సర్వేయర్లను అందుబాటులోకి తెస్తోంది. వీరు అందుబాటులోకి వస్తే సర్వే ఇబ్బందులు తొలగుతాయని రెవెన్యూ వర్గాలు అభిప్రాయపడుతున్నారు.

అక్షరకలం నల్గొండ

భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి, భూముల రిజిస్ట్రేషన్ సమయంలోనే ఆ భూమి సర్వే చేసి మ్యాప్ రూపొందించి ఇవ్వాలని ప్రభుత్వం నిబంధనలు రూపొందించింది. అందుకు తగినంత మంది ప్రభుత్వ సిబ్బంది లేక పోవడంతో ప్రభుత్వం లైసెన్స్ డ్ సర్వేయర్లను నియమించాలని నిర్ణయించింది.

**అందుబాటులోకి 174 మంది....**

సర్వే ఆఫ్ ల్యాండ్ అధికారులు 50 రోజులపాటు మొత్తం 682 మంది అభ్యర్థులకు శిక్షణ ఇచ్చారు. ఇందులో 378 మంది తుది పరీక్షకు హాజరు కాగా 174 మంది ఉత్తీర్ణత సాదించారు. గత ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వీరు లైసెన్స్ డ్ సర్వేయర్లుగా ధ్రువీకరణ పత్రాలు అందుకున్నారు. మరో నెల రోజుల్లో వీరి సేవలు క్షేత్ర స్థాయిలో అందుబాటు లోకి రానున్నాయి. కాగా మరి కొంత మంది అభ్యర్థులకు ఈనెల 26న అధికారులు పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షల్లో అభ్యర్థులు ఉత్తీర్ణులైతే నల్లగొండ జిల్లాలో లైసెన్స్ డ్ సర్వేయర్ల సంఖ్య పెరిగే అవకాశం ఉంటుంది. దీంతో జిల్లాలో భూ సమస్యలకు



పరిష్కారం దొరుకుతుంది.

**పెండింగ్ లో 1238 దరఖాస్తులు....**

భూ భారతి చట్టం అమలు కోసం చాలా వరకు నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో మిస్సింగ్ సర్వే నంబర్లు, విస్తీర్ణంలో మార్పులు వంటి అంశాల పై 1238 దరఖాస్తులు వచ్చాయి. దీంతోపాటు ప్రతి వారం ప్రజావాణిలో భూముల సర్వేపై పదుల సంఖ్యలో బాధితులు వినతి పత్రాలుఅందిస్తూనే ఉన్నారు. సర్వేయర్లు క్షేత్రస్థాయి లోకి వెళితేనే ఇవి పరిష్కారం అవుతాయి. కాగా జిల్లాలో 33 మండలాలకు ప్రస్తుతం 27 మంది సర్వేయర్లు మాత్రమే పనిచేస్తున్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తులు పేరుకుపోతున్నాయి.

**వివాదాలు తలెత్తకుండా...**

అందుబాటులోకి ప్రస్తుతం రైతుల పేర్లు, సర్వే నంబర్లు, విస్తీర్ణం లాంటి వివరాలతో మాత్రమే రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. లైసెన్స్ సర్వేయర్లు వస్తే మ్యాప్ రిజిస్ట్రేషన్ చేసేందుకు అవకాశం ఉంటుంది. వీరు సంబంధిత స్థలానికి సంబంధించి మ్యాప్ తయారు చేసి, పోర్టల్లో అప్లోడ్ చేస్తారు. ప్రభుత్వ సర్వేయర్లు వాటిని పరిశీలించి ఆమోదిస్తారు. దీంతో భవిష్యత్తులో భూమికి సంబంధించిన ఎలాంటి వివాదాలు తలెత్తే అవకాశం ఉండదు. రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించడానికి అవకాశం ఉంటుంది.

**-రేపు పరీక్ష...**

రెండో విడతలో భాగంగా 393 మంది అభ్యర్థులు ఆదివారం పరీక్ష రాయనున్నారు. ఇందుకోసం అధికారులు జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాట్లను పూర్తి చేశారు. ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు థియరీ పరీక్ష, 2 గంటల నుండి 5 గంటల వరకు ప్లాటింగ్ పరీక్ష జరగనుంది.

**పరీక్షకు ఏర్పాట్లు పూర్తి...**

దేవరాజు (సర్వే ల్యాండ్ రికార్డు జిల్లా అధికారి నల్గొండ )

ఆదివారం 393 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారు. ఇందుకోసం ఎన్జి కళాశాలలో ఏర్పాట్లు చేసాం. ఉదయం థియరీ పరీక్ష, మధ్యాహ్నం ప్లాటింగ్ పరీక్ష ఉంటుంది.

# పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**కొనుగోలు కేంద్రని ప్రారంభించిన కలెక్టర్**

అక్షరకలం నల్గొండ



అకాల వర్షాలను దృష్టిలో ఉంచుకొని పత్తి రైతులు రెండు మూడు రోజులు ఆగి పత్తిని ఆరబెట్టుకుని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, మునుగోడు మండల కేంద్రంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్ లో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షులు కుంభం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారులు, మిల్లర్లతో ముఖాముఖి మాట్లాడారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా పత్తిని కొనుగోలు చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, డిసిసిబి చైర్మన్లు పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. అంతేకాక తూకం యంత్రం ద్వారా తూకాన్ని పరీక్షించారు .తేమ 8 నుండి 12 శాతం లోపు ఉండేవిధంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కలెక్టర్ రైతులకు చెప్పారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ మునుగోడు పత్తి కొనుగోలు కేంద్రం అతి ముఖ్యమైందని, ఎల్ 1 సెంటర్ గా ఉన్న ఈ కేంద్రంలో గతంలో రైతులు ఇతర జిల్లాల నుండి పత్తిని తీసుకు వచ్చే వారని, అప్పుడు జిల్లా రైతులు పత్తిని అమ్మడంలో ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ఈ సంవత్సరం కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొత్తగా కిసాన్ కపాస్ యాప్ ను ఏర్పాటు చేసిందని, ఈ యాప్ ద్వారా ముందుగా స్లాట్ బుక్ చేసుకున్న రైతుల పత్తి సరైన తేమ శాతంతో, నాణ్యతా ప్రమాణాలతో ఉంటే అదేరోజు కొనుగోలు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఒక సీజన్ లో రైతు మూడు సార్లు స్లాట్ బుక్ చేసుకోవచ్చని, ఒకవేళ ఏదైనా కారణం చేత బుక్ చేసుకున్న స్లాట్ ను క్యాన్సల్ చేసుకోవచ్చని, ఆ స్లాట్ అలాగే ఉంటుందని స్పష్టం చేశారు. మునుగోడు కేంద్రంలో 19000 మెట్రిక్ టన్నుల పత్తిని కొనుగోలు చేసే సామర్థ్యం ఉన్నందున చుట్టుపక్కల రైతులకు పత్తి అమ్మకంలో ఎలాంటి ఇబ్బందులేదని చెప్పారు. ఈ రెండు మూడు రోజులు రైతులెవరు స్లాట్ ను బుక్ చేసుకోవద్దని, వర్షాలు తగ్గిన తర్వాత స్లాట్ బుక్ చేసుకోవాలని, పత్తిని బాగా ఆరబెట్టి తీసుకురావాలన్నారు. ఒకవేళ వర్షంలో స్లాట్ బుక్ చేసుకుని వస్తే తేమ ఎక్కువగా ఉంటే తిప్పి పంపే అవకాశం ఉంటుందని, ఈ విషయంలో రైతులు పూర్తిగా సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి బాలాజీ నింజె, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపి కృష్ణ ,మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు కలెక్టర్ వెంట ఉన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మునుగోడు మండలం, కచలాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిఖంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రానికి ఇప్పటివరకు వచ్చిన ధాన్యం, అమ్మిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ధాన్యం తడవకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, రైతులు కొనుగోలు కేంద్రం వద్దే ఉండి ధాన్యాన్ని టార్పాలిన్లతో కప్పి ఉంచాలని చెప్పారు.

# సదరం కేంద్రాని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**సదరం కేంద్రం ఆకస్మిక తనిఖీ**

అక్షరకలం నల్గొండ

ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో ఆధునీకరించిన వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని (సదరం) సుందరంగా తీర్చిదిద్దడం పట్ల జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సంతృప్తి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని వికలాంగుల దృవపత్రం జారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. కాగా 15 లక్షల రూపాయల వ్యయంతో ఇదివరకు ఉన్న వికలాంగుల ధ్రువపత్రం జారీ కేంద్రాన్ని ఆధునికరించడం జరిగింది. వాల్ పెయింటింగ్స్, డాక్టర్లు, రోగులు విడివిడిగా వేచి ఉండేందుకు విభాగాలు, టాయిలెట్లు, కుర్చీలు, ఫ్యాన్లు తదితర సౌకర్యాలన్ని పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయడం జరిగింది. ఆధునీకరించిన సదరం శిబిరంలో పనులు చివరి దశకు చేరుకోగా, పనులన్నీ పరిశీలించిన తర్వాత జిల్లా కలెక్టర్ వికలాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని అందంగా తీర్చిదిద్దడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను త్వరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు. డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, ప్రధాన ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణకుమారి, డిప్యూటీ సూపరింటిండెంట్ డాక్టర్ నగేష్, ఆర్ ఎం ఓ డాక్టర్ మహేష్ కుమార్, డాక్టర్లు రత్న, స్వప్న, రజని, వినయ్ తదితరులు ఉన్నారు.



# పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా డ్రగ్స్ అవగాహన.

**- వ్యాస రచన పోటీలు: ధన్వాడ ఇంచార్జ్ ఎస్సై సురేష్**





**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 24.**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ధన్వాడ ఇన్చార్జ్ ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సురేష్ మాట్లాడుతూ, పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అంశము: డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అని అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్, పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇద్దరు పిల్లల ఆంక్షను ఎత్తివేసినందుకు స్వాగతిస్తున్నాం.

**- మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా మాదాసి కురువ సంఘం గౌరవ అధ్యక్షులు చిత్తనూరు ఆశప్ప.**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24.**



నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్రానికి చెందిన మాదాసి కురువ ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు చిత్తనూరు ఆశప్ప అక్షర కలం ప్రతినిధితో మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసినందుకు ఎన్నికల్లో పోటీ చేసే ఆషాబాహులైన వారికి మంచి అవకాశం లభించిందని ఈ నిర్ణయానికి మాదాసి కురువ సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడిగా స్వాగతిస్తున్నామని ఆయన తెలియజేశారు. చాలామందికి ఎన్నో సంవత్సరాలుగా ఎన్నికల్లో పోటీ చేసే ఆలోచన ఉన్న ఇద్దరు పిల్లల ఆంక్ష వారిని రాజకీయాల్లోకి రాకుండా చేసిందని ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ఆశాభాహులకు మంచి అవకాశం లభించిందని ఆయన అన్నారు. కాబట్టి ఈ అవకాశాన్ని సాధ్యమైనంతవరకు అందరూ ఉపయోగించుకోవాలని వారు కోరుతున్నారు.

# క్యాన్సర్ మహమ్మారికి చెక్ పెట్టాలి

**- నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్**

**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధిబీఅక్టోబర్ 24.**

కోస్గి :క్యాన్సర్ వ్యాధి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కోస్గి పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రారంభించారు. క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఆరోగ్య విద్య కౌన్సెలింగ్, మహిళలకు పీ ఏ పీ స్మెర్, క్లినికల్ బ్రెస్ట్ ఎగ్జామినేషన్, మామోగ్రఫీ,అల్ట్రాసౌండ్



మెడ,అల్ట్రాసౌండ్ ఉదరం పెల్విస్,సోనో మామోగ్రఫీ, డిజిటల్ ఎక్స్ రే ఛాతీ,నోటి పరీక్షలన్ని ప్రిస్క్రిప్షన్ ప్రకారం నిర్వహిస్తరన్నారు. క్యాన్సర్ వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే పూర్తిగా నయం చేయవచ్చని, క్యాన్సర్ స్క్రీనింగ్ అనేది మన ఆరోగ్యాన్ని కాపాడుకునే ముందస్తు జాగ్రత్త అని ఆమె తెలిపారు. ఎలాంటి లక్షణాలు కనిపించకపోయినా క్యాన్సర్ ను ముందస్తుగా గుర్తించడానికి ఈ స్క్రీనింగ్ దోహదపడుతుందని, ఈ క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ శిబిరంలో మొత్తం 326 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోగా వారిలో 220 మహిళలు, 106మంది పురుషులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ రీసెర్చ్ ఇస్న్యూట్ డాక్టర్లు, సిబ్బంది, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ జయచంద్రమోహన్ జిల్లా వైద్యధికారి, డాక్టర్ అనుదీప్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శశిధర్ ఆయా సబసెంటర్ ల వైద్యులు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



# ప్రజలకు మరింత చేరువలో యూనియన్ బ్యాంక్ సేవలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24:**

ప్రజలకు మరింత చేరువగా సేవలు అందించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని మందమర్రి మండలం గద్దెరాగడి ప్రాంతంలో ఏర్పాటు చేసిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖ కార్యాలయాన్ని సింగరేణి సంస్థ మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ రీజినల్ హెడ్ (ఎజిఎం) రాధాకృష్ణ, లీడ్ డిస్టిక్ మేనేజర్ తిరుపతి, శాఖ మేనేజర్ సంజీవ్ తలకోటి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్దెరాగడి



శాఖ కార్యాలయాన్ని ప్రారంభించడం ద్వారా ప్రజలకు, బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు సేవలను మరింత అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. పొదుపు, బీమా, పెన్షన్, పెట్టుబడులు ఇతర అనేక అంశాలలో ప్రజలకు సేవలు అందించడం జరుగుతుందని, ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలని



తెలిపారు. శాఖ కార్యాలయం అభివృద్ధికి బ్యాంక్ అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, తద్వారా జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యానరంగంలో నూతన ఆవిష్కరణలపై దృష్టి



ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి

హైదరాబాద్ అక్షర కలం



ఉద్యాన పంటలు, ఉత్పత్తులు రాష్ట్రంలోని ప్రతి ఇంటికి అందేలా "ఇంటింటికి ఉద్యానం" అనే కార్యక్రమాన్ని త్వరలోనే చేపట్టనున్నట్లు శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ దండ రాజిరెడ్డి అన్నారు. సంవత్సర పరిపాలన కాలం సందర్భంగా విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ మాట్లాడుతూ ఉద్యాన రంగంలో మేలైన అభివృద్ధికి కృత్రిమ మేధను అన్వయించేందుకు కావలసిన ప్రత్యేక కార్యకరణ రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. ఆధునిక హంగులతో పరిశోధన ఇంకుబేషన్ కేంద్రాలు, విద్యార్థుల కోసం అంకుర పరిశ్రమలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు పోటీ పరీక్షలలో నైపుణ్యం పెంచేందుకు "జే ఆర్ ఎఫ్ కం కాంపిటీటివ్ సెల్" ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అనేక లాభాలు ఉన్న 'జీనోమ్ ఎడిటింగ్, టిష్యూ కల్చర్ పై పరిశోధనలకు ప్రత్యేకంగా సెంటర్ ఆఫ్ ఎక్సెల్లెన్సు కేంద్రాన్ని త్వరలోనే ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. "విద్యార్థులు పరిశోధనలో ఆవిష్కరణలకు ఆసక్తి చూపాలి. ఫలితాలు



ఎప్పటికప్పుడు రైతులకు అందేలా పేరెన్నిక కలిగిన జనరల్లలో పరిశోధన పత్రాలు ప్రచురించాలి. అలాగే విద్యార్థులే వర్సిటీ భవిష్యత్తుకు మూల స్తంభాలుగా ఎదగాలని" వైస్ ఛాన్సలర్ పిలుపునిచ్చారు. విద్యార్థి స్థాయిలోనే మరింత లోతైన పరిశోధనలు చేపట్టేందుకు గాను దేశంలో పేరుపొందిన పరిశోధక సంస్థలతో కలిసి పనిచేసేందుకు విద్యార్థులకు అవకాశాలు కల్పిస్తున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు. గత సంవత్సరంలో వైస్ ఛాన్సలర్ నేతృత్వంలో జరిగిన పరిశోధన, బోధన, విస్తరణ రంగంలో సాధించిన విజయాలను వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా నివేదించారు. ఈ సందర్భంగా సంవత్సరంలో వర్సిటీ సాధించిన విజయాలపై రూపొందించిన "క్రానికల్ ఆఫ్ ప్రోగ్రెస్", ఆల్బమ్ లను వైస్ ఛాన్సలర్ విడుదల చేశారు. కార్యక్రమంలో వర్సిటీ డీన్ డాక్టర్ జె. చీనా, రిజిస్టర్ డాక్టర్ ఏ. భగవాన్, డాక్టర్ ఎం రాజశేఖర్, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ ఎన్. శ్రీనివాసన్, కన్సల్టెంట్ డాక్టర్ కే. వీరాంజనేయులు, డాక్టర్ వినోదిని, అసోసియేట్ డీన్లు డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సైదయ్య, డాక్టర్ అనిత కుమారి, పోతురాజు యాదయ్య, చెంచు రామయ్య, వీరన్న, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మందమర్రి/ చెన్నూరు అక్టోబర్24 అక్షర కలం ప్రతినిధి:-**

మందమర్రి మండలం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని, మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి ట్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. మందమర్రి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్అనంతరం మందమర్రి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ రాజలింగుతో కలిసి అభివృద్ధి పనుల పురోగతి, పారిశుధ్యం, నర్సరీల నిర్వహణ, త్రాగునీటి సరఫరా, రెండు పడక గదుల ఇండ్ల పథకం నిర్వహణపై సమీక్షించారు. మున్సిపల్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేసే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అనుమతులు లేకుండా ఎర్ర మట్టి తరలింపు .

**- చూస్తుండి పోతున్న జిల్లా అధికారులు ?!!**

**అక్షర కలం/ నారాయణపేట జిల్లా ప్రతినిధి :అక్టోబర్: 23**

నారాయణపేట మండలం బోయిలపల్లి మధ్యలో ఉన్న ఎర్రగుట్ట దగ్గర జెసిపిలు పెట్టి మరి పట్టపగలు అనుమతులు లేకుండా ఎర్ర మట్టి తరలింపు, ఈ విషయం అధికారులకు తెలుసా ?తెలియదా? కానీ గుట్ట మొత్తం మాయమైపోతున్న దృశ్యం పట్టించుకోని జిల్లా ఉన్నతాధికారులు, కొన్ని రోజులుగా ఈ



వ్యవహారం నడుస్తున్న చూసి చూడనట్టుగా ఉంటున్న అధికారులు?, ఈరోజు కూడా అలాంటి దృశ్యం కనబడితే కోటకొండ కు చెందిన పి యల్ వై నాయకులు నారాయణపేట మండల తహసిల్దార్ అమరేందర్ కృష్ణ దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన తాసిల్దారు వెంటనే అక్కడికి వెళ్లి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని మండల రెవెన్యూ ఆఫీసర్లను ఆదేశించారు.



అక్షరకలం
APTELRNI No. 2009/27246

## పోలీస్ అమరవీరుల జీవితాలు చిరస్మరణీయం: మక్తల్ సిఐ రామ్ లాల్



**అక్షర కలం/నారాయణపేట జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 24.**

పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మక్తల్ సిఐ రామ్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామ్ లాల్ మాట్లాడుతూ.... పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, యువతలో పెరుగుతున్న డ్రగ్స్ వ్యసనాన్ని అరికట్టే దిశగా అవగాహన అవసరమని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని సూచించారు. అంశము: డ్రగ్స్ నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మాదకద్రవ్యాల నుండి ఎలా దూరంగా ఉండవచ్చు అని అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీలలో అత్యుత్తమ విజేతలను స్టేట్ కాంపిటీషన్ కు పంపించడం జరుగుతుందని సిఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల లెక్చరర్స్, పోలీసులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా పరిదిలోనీ రౌడీ షిటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు కౌన్సెలింగ్

**అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**

**రౌడీ షీటర్స్ ల కదలికల పైన ప్రత్యేక నిఘా ఏర్పాటు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**



**నల్లగొండ అక్షర కలం**

జిల్లాలో రౌడీ షిటర్స్ ఎవరైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా ఎస్పి గారు హెచ్చరించారు. జిల్లా పరిదిలో వివిధ కేసులలో ఉన్న దాదాపు 40 మంది ముఖ్యమైన రౌడీ షిటర్లకు పిలిపించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా, ఇతర నేరాలకు పాల్పడకుండా ఉండాలని కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది.జిల్లా పరిధిలో రౌడీషీటర్స్, సస్పెక్ట్ షీటర్ల కార్యకలాపాలు పోలీసుల నిఘాలో ఉన్నాయని,చట్ట వ్యతిరేక కార్యలాపాలు ఆర్థిక,భూసె టిల్మెంట్లు లాంటివి చేస్తూ సామాన్య ప్రజలపై దౌర్జన్యాలు ,బెదిరింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.తప్పు చేస్తే ఎంతటి వారైన చట్టం నుంచి ఎవరూ తప్పించుకోలేరని ఇప్పటికే పలువురికి శిక్షలు విధించడం జరిగిందని గుర్తు చేశారు.జిల్లాలో ప్రతి ఒక్కరి కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని అన్నారు. ఎవరైన అసాంఘిక నేరాలకు పాల్పడితే వారిపై ప్రివెంటివ్ డిటెన్షన్ యాక్ట్ (%ాణ% యాక్ట్) నమోదు చేయడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. సత్ప్రవర్తనతో మెలిగే వారికి పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, తమ పాత పద్ధతులను వదులుకొని సత్ప్రవర్తనతో మంచిగా మారి ఎలాంటి నేరాలు చేయకుండా సమాజాభివృద్ధికి దోహదపడుతూ ఉండాలని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజా రక్షణకు జిల్లా పోలీసు ఎల్లప్పుడు కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి 2 టౌన్ సిఐ రాఘవ రావు,1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఆర్.ఐ హరిబాబు,2 టౌన్ ఎస్.ఐ సైదులు,రూరల్ ఎస్.ఐ సైదా బాబు తదితరున్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 24:**



మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. శుక్రవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు, మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతి వివరాలు, పారిశుధ్య నిర్వహణ అంశాలను మున్సిపల్ కమిషనర్ రాజు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీల పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణలో భాగంగా వార్డులలోని ప్రతి ఇంటి నుండి ప్రతి రోజు తడి చెత్త, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించాలని తెలిపారు. ప్రతి ఇంటికి ఎలాంటి అంతరాయం లేకుండా త్రాగునీరు సరఫరా చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. నర్సరీలలో నాటేందుకు అవసరమైన మొక్కలను అభివృద్ధి చేయాలని, మొక్కల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి అందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో పెండింగ్ ఉన్న పనులపై ప్రత్యేక దృష్టి సారించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలో రెండు పడకగదుల ఇండ్ల పథకంలో భాగంగా నిర్మించిన భవనాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అమృత్ 2.0 పథకంలో భాగంగా మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న నీటి బ్యాంకుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ పథకం ద్వారా ప్రతి ఇంటికి త్రాగునీటిని సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

# వర్షాల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

**డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు సమావేశం ఏర్పాటు చెయాలి**

**వరి కోతలు లేకుండా అవగాహన కల్పించాలి**

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**అక్షరకలం నల్గొండ**



రానున్న రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు.ధాన్యం సేకరణపై శుక్రవారం ఆమె రెవెన్యూ, పౌరసఫరాలు, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వర్షాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యాన్ని పరిశీలించి సరైన నాణ్యతా ప్రమాణాలు కలిగి ఉంటే వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. ధాన్యం కొనుగోలులో పూర్తిగా నిబంధనలను పాటించాలని, సరైన తేమ శాతం నాణ్యత ప్రమాణాలతో ఉన్న ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలన్నారు. వర్షాలు, కొనుగోలు కేంద్రాలలో స్థలాభావాన్ని దృష్టిలో ఉంచుకొని కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని రెగ్యులేట్ చేయాలన్నారు. ధాన్యం తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు సూచన చేయాలన్నారు. ప్రత్యకించి ఈ రెండు, మూడు రోజులు రైతులు వరి కోతలు లేకుండా అవగాహన కల్పించాలని, కోసిన తర్వాత ధాన్యం సులభంగా తడిసిపోయెందుకు అవకాశం ఉందని, అలా కాకుండ పంట మీద ఉన్నప్పుడు ఎలాంటి నష్టం కలగదని, ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని చెప్పారు. ఈ అంశంపై డివిజన్ స్థాయిలో ఆర్డీవోలు సమావేశం ఏర్పాటు చేసి హార్వెస్టర్లు, రైతులకు అవగాహన కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో ఉన్న ధాన్యం వర్షం వస్తే తడవకుండా టార్పాలిన్లను సిద్ధం చేసుకోవాలని, అలాగే వర్షం లేనప్పుడు ధాన్యాన్ని ఆరబెట్టుకోవడం, తూర్పార పెట్టడం వంటి వాటిని చేసేందుకు టార్పాలిన్ల తోపాటు, ప్యాడీ క్లీనర్లు, డ్రయర్లను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాలలో లారీలు సైతం సిద్ధంగా ఉండాలని, కొన్న ధాన్యాన్ని వెంటనే తరలించేందుకు చర్యలు చేపట్టాలని, ప్రతిరోజు ధాన్యం తేమశాతాన్ని, కొనుగోలు కేంద్రాలకు వచ్చే దాన్యం వివరాలన్నింటినీ రికార్డులు నిర్వహించాలని చెప్పారు. ఆయా కొనుగోలు కేంద్రాల నుండి రైస్ మిల్లులకు ట్యాగింగ్ చేయడాన్ని పూర్తిచేయాలని, హడావుడిగా ధాన్యాన్ని కొనుగోలు చేసి మిల్లులకు పంపించే క్రమంలో చెత్త, చెదారం వంటివి సంచులలో నింపవద్దని, అలా చేస్తే సెంటర్ నిర్వాహకులతో పాటు, సంబంధిత వ్యవసాయ విస్తరణాధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితులలో నాణ్యత లేని ధాన్యం మిల్లులకు వెళ్ళకూడదన్నారు. తహసిల్దారులు వారి పరిధిలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం పర్యవేక్షించాలని చెప్పారు. కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు వెంటనే చెల్లింపులు చేయాలని, ఇందుకుగాను ఓపి ఎంఎస్ విధానాన్ని వేగవంతం చేయాలని చెప్పారు. రైస్ మిల్లర్లు ఇంకా ఎవరైనా బ్యాంక్ గ్యారంటీ సమర్పించనట్లయితే తక్షణమే సమర్పించే విధంగా మిల్లర్లతో మాట్లాడి పూర్తి చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ కు సూచించారు.ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనట్లయితే తక్షణం ప్రారంభించాలని, అక్కడ అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని చెప్పారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ ధాన్యం సేకరణ పై కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, రైతులకు పలు సూచనలు చేశారు. జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశం, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ గోపికృష్ణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, తదితరులు మాట్లాడారు.

# యువత రాజకీయాల్లోకి రావాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి తగిన గుర్తింపు**

**నేటితరం యువత**

**చైతన్యం కావాలి**

**తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రవికుమార్ పిలుపు**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**




రాజకీయంలో రాణించాలనుకునే యువతకు తమ పార్టీ తగిన గుర్తింపు ఇస్తుందని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు దీనిని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జిలుకర రవికుమార్ పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో విస్తృతమైన ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజలను చైతన్యం చేసేందుకు కార్యాచరణ రూపొందించామని, త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం యువతీ యువకులకు కనిపిస్తున్నామని, సర్పంచులుగా, ఎంపీటీసీ, జడ్పీటిసి, ఇతర ఎన్నికల్లో జరిగిన ఆ ఎన్నికలలో పోటీ చేసేందుకు తమ పార్టీ అవకాశం కల్పిస్తుంది అన్నారు. బి ఫామ్ తక్షణమే అందజేసి వాటికి తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా తమ పార్టీ మరింత బలోపేతం చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే అనేక జిల్లాలలో పర్యటనలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువ అవుతున్నామని, ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయ్యేందుకు తమ పార్టీ మంచి అవకాశాన్ని కల్పిస్తుందని, యువతీ యువకులు రాజకీయ చైతన్యం కలిపినప్పుడే ఈ సమాజం మరింత ముందుకు వెళుతుందని, ప్రజలకు సేవ చేయాలని దృక్పథం కలిగి ఉండాలని అటువంటి వారిని తమ పార్టీ సంపూర్ణంగా ఆహ్వానిస్తుందని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ స్టార్ క్యాంపినర్, ఐ ఐ ఎస్ రిటైర్డ్ అధికారి కోనప్పరెడ్డి హరిప్రసాద్, పార్టీ రాష్ట్ర నేతలు స్టీవెన్, మేకల సారయ్య, చెరుకూరి రత్నరాజు, జాను ప్రభాకర్, పాల్గొన్నారు.

# డీజీపీని కలిసిన ఖమ్మం బీజేపీ నేతలు

**4 అంశాలపై వినతిపత్రం సమర్పణ.**

**ఫిర్యాదు అంశాలను పరిశీలిస్తానని డిజిపి హామీ.**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



ఖమ్మం జిల్లాలో ప్రజల భద్రత, సామాజిక న్యాయం, జరుగుతున్న అక్రమాలపై భారతీయ జనతా పార్టీ (బీజేపీ) జిల్లా నాయకత్వం రాష్ట్ర పోలీసు ప్రధానాధికారి (డీజీపీ)ని నేరుగా సంప్రదించింది. శుక్రవారం హైదరాబాద్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ నాయకులు, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల కో–ఇన్చార్జ్ జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు లతో కూడిన జిల్లా బృందం డీజీపీని కలిసి, నాలుగు కీలక అంశాలను స్పష్టంగా ప్రస్తావిస్తూ వినతిపత్రాన్ని సమర్పించింది. వినతిపత్రంలో ప్రధానంగా నాలుగు అంశాలను నేతలు ప్రస్తావించారు. మొదటగా, అక్టోబర్ 18న సత్తుపల్లిలో జరిగిన బీసీ బంద్ సందర్భంగా కాంగ్రెస్ నేతలు కమల్ పాషా తదితరులు బీజేపీ సత్తుపల్లి మండల అధ్యక్షులు బానోతు విజయ్ లతోపాటు కార్యకర్తలపై దాడికి పాల్పడ్డారని నేతలు ఫిర్యాదు చేశారు. శాంతియుతంగా సాగుతున్న బంద్ కార్యక్రమానికి భంగం కలిగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాక, కమల్ పాషా ప్రజలను భయపెట్టి డబ్బులు వసూలు చేస్తున్నాడని, ప్రభుత్వ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నాడని వారు ఆరోపించారు. ఇలాంటి అక్రమ కార్యకలాపాలను అడ్డుకునేందుకు తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. రెండవ అంశంగా, పెనుబల్లి మండలం ఎరుగట్ల గ్రామంలో ఇందిరమ్మ హౌసింగ్ పథకం కింద లబ్ధిదారుల ఎంపికలో జరిగిన భారీ అవకతవకలపై



నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు, బోర్లు ఉన్నవారికి ఇళ్లు కేటాయించడం, గుడిసెల్లో ఉన్న పేదలను నిర్లక్ష్యం చేయడం సామాజిక అన్యాయమని వారు డీజీపీ దృష్టికి తీసుకువచ్చారు. మూడవదిగా, ఖమ్మం–ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గోవుల అక్రమ రవాణా నిరంతరం కొనసాగుతోందని, దీనిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్న గోరక్షకులు బెదిరింపులకు గురవుతున్నారని నేతలు తెలిపారు. గోవుల రక్షణ కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అలాగే గోరక్షకులకు పోలీసు రక్షణ కల్పించాలని వారు డీజీపీకి విజ్ఞప్తి చేశారు. చివరి అంశంగా, ఖమ్మం జిల్లాలో గంజాయి అక్రమ రవాణా కొనసాగుతుందని, ఈ విషయంపై గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ అక్రమ రవాణా అలాగే సాగుతుందని నేతలు వివరించారు. ప్రధానంగా ఖమ్మం పట్టణంలో కళాశాలలు, పాఠశాలలను అడ్డాగా చేసుకుని గంజాయి వ్యాపారం గుట్టు చప్పుడు కాకుండా తిరుగుతుందని బీజేపీ తరఫున ఫిర్యాదు చేశారు. డీజీపీ వినతిపత్రాన్ని స్వీకరించి, ప్రస్తావించిన అంశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చినారు. జిల్లాలో చట్టవ్యవస్థను కాపాడి, న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటారని నేతలు ఆశాభావం వ్యక్తం చేశారు. డీజీపీని కలిసిన వారిలో నాయకులు దేవకి వాసుదేవరావు, ఈ వి రమేష్, నంబూరి రామలింగేశ్వరరావు, నాయుడు రాఘవరావు లు కూడా ఉన్నారు.

Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955